కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 37 విశాఖపట్నం, 14 నవంబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

నేటి నుండి జీవీఎల్ నియోజకవర్గాల పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నం బిజెపి జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, స్థానిక నాయకులతో కలిసి నేటి నుండి విశాఖపట్నం పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లోనూ నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఇందులో ప్రధానంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలను పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడి, వాటిని పరిష్కరించే ప్రయత్నానికి శ్రీకారం చుట్టనున్నారు.

మొదటగా మంగళవారం గౌరవ ఎంపి జీవీఎల్ నరసింహారావు గాజువాకలో పర్యటన వివరాలు

మధ్యాహ్నం 3 గంటల నుండి 3.30 వరకు షీలానగర్ ఈఎస్ఐ హాస్పటల్ పనుల తీరుతెన్నులపై సిపిడబ్ల్యూడి అధికారుల సమక్షంలో పరిశీలన. త్వరగా పూర్తిచేయటానికి కార్యచరణ.

మధ్యాహ్నం 4 గంటల నుండి 4.30 వరకు తలారివానిపాలెం-అగనంపూడి రైల్వే అండర్ పాత్-వే సమస్య పై స్థానికులతో కలసి రైల్వే అధికారుల సమక్షంలో పరిశీలన.

మధ్యాహ్నం 4.45 గంటల నుండి 5.15 వరకు దువ్వాడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్ 4 వైపు నుండి పరిశీలన.

మధ్యాహ్నం 5.30 గంటల నుండి 6.30 వరకుగాజువాక పాతకర్ల వానిపాలెం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం.

అనంతరం స్థానిక సమస్యలపై గ్రామ పెద్దల ద్వారా వినతిపత్రాలు స్వీకరణ.

టీడీపీ-జనసేన మ్యానిఫెస్టో కమిటీ భేటీ

ఏపీలో వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్న టీడీపీ-జనసేన పార్టీలు ఇప్పుడు మ్యానిఫెస్టో తయారీపై దృష్టిసారించాయి. ఇందు కోసం ఇరు పార్టీల నుంచి కొన్ని అంశాలను తీసుకుని ఉమ్మడి మ్యానిఫెస్టోలో పెట్టి ప్రజల ముందుకు వెళ్లాలని భావిస్తున్నాయి. దీనిలో భాగంగా టీడీపీ, జనసేన నుంచి ముగ్గురు చొప్పున నేతల్ని మ్యానిఫెస్టో కమిటీకి ఎంపిక చేశారు. వీరు మ్యానిఫెస్టోలో పెట్టే అంశాలపై చర్చించేందుకు ఇవాళ టీడీపీ కేంద్ర కార్యాలయంలో భేటీ అయ్యారు.

గతంలో టీడీపీ రాజమండ్రి వేదికగా సూపర్ సిక్స్ పేరుతో ఆరు గ్యారంటీలు ప్రకటించింది. ఇందులో మహిళల కోసం మహా శక్తి, రైతుల కోసం అన్నదాత, యువత కోసం యువ గళం, పిఏసిలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్, ఇంటింటికీ మంచినీరు వంటి హామీలు ఉన్నాయి. అలాగే జనసేన కూడా మ్యానిఫెస్టోలో పెట్టేందుకు వీలుగా నాలుగైదు ప్రతిపాదనలు తెరపైకి తెచ్చింది. వీటిలో రైతులు, యువత, భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడం, ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల సద్వినియోగం వంటి అంశాలను ప్రస్తావిస్తోంది. ఈ నేపథ్యంలో టీడీపీ-జనసేన కమిటీ వీటిపై చర్చిస్తోంది.

ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన కోసం టీడీపీ, జనసేన నుంచి ముగ్గురేసి నాయకుల చొప్పున తీసుకుని కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో టీడీపీ నుంచి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ అధికార ప్రతినిధి పట్టాభి ఉన్నారు. ఇక జనసేన పార్టీ నుంచి జనవాణి సమన్వయకర్త వర ప్రసాద్, రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సభ్యుడు ముత్తా శశిధర్, జనసేన అధికార ప్రతినిధి శరత్ కుమార్ సభ్యులుగా ఉన్నారు.

ఇవాళ జరుగుతున్న భేటీలో వీరు ఇరు పార్టీల నుంచి వచ్చిన మ్యానిఫెస్టో హామీలపై చర్చించి వీటికి తుదిరూపు తెచ్చే అవకాశం ఉంది. అలాగే తాము ఇచ్చే హామీలపై పరస్పరం అవగాహన ఉండేలా, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని భావిస్తున్నాయి. దీంతో ఇవాళ్టి భేటీలో జరిపే చర్చలు ఆసక్తికరంగా మారాయి.

విశాఖ శారదాపీఠంలో దీపావళి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదాపీఠంలో దీపావళి వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు రాజశ్యామల అమ్మవారి ఆలయంలో శాస్త్రీయంగా మఠాబులు కాల్చారు. సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. విశాఖ శారదాపీఠం నిర్వహణలోని జగద్గురు శంకరాచార్య వేద పాఠశాల విద్యార్థులు దివిటీలు కొట్టి సంబరాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం బాణాసంచా కాల్చారు.

అల్లం ధర మళ్లీ పెరుగుతోంది- ఉల్లిని కానలేమా!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అల్లం ధర మళ్లీ పెరుగుతోంది. నిన్నమొన్నటి వరకు కిలో రూ.60 నుంచి రూ.80 ఉండే ధర ఒక్కసారిగా రూ.150కి పెరిగింది. ప్రస్తుతం కొత్త అల్లం మార్కెట్లోకి వస్తోంది. కార్తిక మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ధర పెరుగుతున్నట్లు వ్యాపారులు తెలిపారు

ఉల్లి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మొన్నటి వరకూ టమాట ధర మోత మోగించగా.. ఇప్పుడు ఆ పంతు ఉల్లికి వచ్చింది. కిలో ఉల్లి రూ.100కు ఎగబాకింది. ధర మరింత పెరగనుందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. పంట తగ్గడం, గోదాముల్లో నిల్వలు అయిపోవడమే ఉల్లి ధర పెరగడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. సెప్టెంబరు మొదటి వారంలో కిలో ఉల్లి ధర రూ.30 ఉండేది. రెండో వారం నుంచి ధర పెరుగుతూ వచ్చింది. ఆదివారం సాయంత్రానికి ధర రూ.90 నుంచి రూ.100 వరకూ ఉంది. మార్కెట్ పరంగా విజయవాడ నుంచి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు ఉల్లి సరఫరా అవుతోంది. మహారాష్ట్ర, కర్ణాటకలో ఉల్లి సాగు ఎక్కువ. అయితే రెండు నెలల కిందట అక్కడ కురిసిన భారీ వర్షాలకు పంట పాడైంది. ఇటు గోదాముల్లో స్టాకు చేసిన ఉల్లి సైతం తగ్గుముఖం పట్టింది. మన రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఉల్లి ఎక్కువగా సాగుచేస్తుంటారు. అక్కడ వర్షాభావ పరిస్థితులు తలెత్తడంలో ఉల్లి లభ్యత తగ్గింది. కర్నూలు మార్కెట్‌కు రోజుకు వేలాది క్వింటాళ్ల ఉల్లి నిల్వలు రావాల్సి ఉండగా.. ప్రస్తుతం 5000 క్వింటాళ్లకు మించి రావడం లేదు. దీంతో ధర అమాంతం పెరిగింది. జిల్లాకు సగటున రోజుకు రెండు వేల క్వింటాళ్లు అవసరమని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి కానీ 500 క్వింటాళ్లకు మించి స్టాకు రావడం లేదని.. ఆ ప్రభావం ధరపై పడుతోందని అభిప్రాయపడుతున్నారు.

జిల్లాలో రామభద్రపురం, బొబ్బిలి, గజపతినగరం, తెంకాడ,భోగాపురం, పూసపాటిరేగ, ఎస్.కోట మండలాల్లోని మెట్ట ప్రాంతాల్లో రైతులు ఉల్లిని సాగుచేస్తుంటారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు రైతులను దారుణంగా దెబ్బతీశాయి. రైతులకు సాగు సలహాలు కూడా లేకపోవడంతో ఆరకొరగా పండించారు. వాటిని సంరక్షించుకొని పంటను సొంతంగా (మిగతా 2లో)

జీవీఎల్‌కు తుంగ్లాం ప్రజల ఘన స్వాగతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రెండు దశాబ్దాల కాలంగా తుంగ్లాం గ్రామస్తులు, చుట్టు పక్కల ప్రజలు ఎదురుచూస్తున్న గేటు అతి త్వరలోనే తెరుచుకోనుంది.

బిహెచ్ఎల్ కంపెనీకి భూములు ఇచ్చిన ప్రజలకు రహదారి ఇవ్వడం కనీస బాధ్యతలుగా పరిగణించాలి.

సంక్రాంతి లోపు తుంగ్లాం గేటు పూర్తిగా తెరుచుకొని ప్రజలకు అందుబాటులో వస్తుంది.

ఇలాంటి దీర్ఘకాల సమస్యలు అస్సలుంటిని కేంద్రంతో మాట్లాడి అతి త్వరలోనే పరిష్కరానికి కృషి చేస్తాం.

ఈ రక్తం ప్యాకెట్ తీసుకోని నువ్వు మీ ఫ్యామిలీ ఎంజాయ్ చేయండి.. ఈ రోజు మమ్మల్ని సుఖంగా నిద్రపోనివ్వండి

మేము లంచాలు తీసుకోము.. కష్టపడి ఆహారాన్ని సంపాదించుకుంటాము...

NaksNatra

సైనికులతో ప్రధాని దీపావళి

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రధాని నరేంద్ర మోడీ దీపావళి వేడుకలను భారతీయ సైనికులతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. ఈసారి హిమాచలప్రదేశ్ లోని లేప్చా ప్రాంతంలో ITBP బలగాలతో కలిసి ప్రధాని మోడీ దీపావళి సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సంధర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ "నేను ప్రధానమంత్రిని అయినా కాకున్నా లేక గుజరాత్ ముఖ్యమంత్రిని అయినా లేకున్నా, నేను మాత్రం దీపావళిని సైనికులతోనే చేసుకునేవాడిని. ఈ దేశ ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారంటే కారణం మీరే. కాపున నేను రాజకీయాలలో ఉన్నా లేకున్నా దీపావళి మాత్రం ఖచ్చితంగా సైనికులతో సెలబ్రేట్ చేసుకునేవాడిని" అంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించటం విశేషం.

యోగా చేయండి- ఆరోగ్యంగా ఉండండి

కరోనా అనంతరం చాలామంది ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది అకస్మాత్తుగా ప్రాణాలు కూడా విడుస్తున్నారు.

ఈ సమస్యకు యోగా చక్కటి పరిష్కారం సూచిస్తుంది.

క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఊపిరితిత్తులు క్రమమైన శ్రమకులోనై అక్కడ ఉన్నక్రియలు తొలగిపోవడమే కాకుండా రక్తప్రసరణ క్రమబద్ధమై గుండెకు బలం చేకూరుతుంది.

సుమారు 35 ఏళ్లగా విశాఖపట్నంలో వేలాదిమందిని యోగాద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న

పతంజలి యోగా కేంద్రం సందర్శించండి



పతంజలి యోగా కేంద్రం
చిరునామా : సత్యసాయి ఆర్డి ఎదురుగా, కళ్యాణి మెస్ ప్రక్కన, ఉషోదయ బంక్లస్, ఎంవీపీ కోలని, విశాఖపట్నం.
యోగా గురువులు : శ్రీ భుట్టి వేద భాస్కరం
సెల్: 9440332250

యోగా టీచర్లుగా శిక్షణ పొందండి
ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా సర్టిఫికేట్ పొందండి.

(మొదటి పేజీ తరువాయిలు)

అల్లం ధర మళ్లీ పెరుగుతోంది- ఉల్లి నికానలేమా!

వినియోగించే పరిస్థితి నెలకొంది.

కూరగాయలు ముట్టుకుంటే షాక్ కొట్టేలా ఉన్నాయి. కేజి రూ.100 పలుకుతున్నాయి. పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పచ్చడి మెతుకులతో సరిపెట్టుకుంటున్నారు. వేల రూపాయల జీతంతో ఉద్యోగం చేసే వారు సైతం కిలో వద్దు పావుకిలో చాలంటున్నారు.

సాధారణంగా జనవరి నుంచి ఏప్రిల్ వరకు కూరగాయల ధరలు తగ్గుతుంటాయి. ఈ ఏడాది మార్చి మొదలు కొని నవంబరు వరకు ధర లు భారీగా పెరిగాయి. వంద రూపాయలు తీసుకొని మార్కెట్‌కు వెళితే ఏమి కొనాలో తెలియని అయోమయస్థితిలో వినియోగదారుడు మౌనంగా వెనక్కి వస్తున్నాడు. ఏ కూరగాయలు ఆడిగినా రూ.వంద చెప్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కూరగాయల ధరలు మరింత ఘాటెక్కాయి. నెల రోజుల క్రితం వరకు కిలో టమాట రూ.30 ఉండగా, ఇప్పు డు రూ.50కు పెరిగింది. క్యాబెట్‌కిలో రూ.30, రూ.40 ఉండగా, ప్రస్తు తం రూ50 నుంచి రూ60వరకు పలుకుతోంది. మిర్చి కిలో రూ40, కాకర, దొండ, బెండ రూ30వరకు ఉన్నాయి. పెద్ద చిక్కుళ్లు, మునక్కాయలు 80/- చేరాయి. బీరకాయలు రూ.50, వంకాయ రూ.30, దోస రూ30కి చేరింది. ఈ ధరల పెరుగుదలను చూసి హోటల్, క్లరిస్ పాయింట్ యజమానులు వంటలు తయారు చేయాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ధరల పెరుగుదలతో పేదవాడే కాకుండా చిన్నచిన్న హోటళ్లతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న చిరు వ్యాపారులు సైతం ఇబ్బందులు పడు తున్నారు. సామాన్య ప్రజలు ఒక్కపూట కూడా కూరలు వండుకునే పరిస్థితి లేదంటున్నారు.

నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

తొమ్మిది మంది మృతి

హైదరాబాద్: నాంపల్లిలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. బజార్‌ఘాట్‌లోని ఓ భవనంలో నాలుగు అంతస్తులకు మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దట్టమైన పొగ తీవ్రతతో తొమ్మిది మంది మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఘటనాస్థలికి నాలుగు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బం ది సహాయ చర్యలు చేపట్టారు. నిచ్చెనల సహాయంతో భవనంలోని మహిళలు, చిన్నా రులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో గ్యారేజ్ ఉండ టంతో కారు రిపేర్ చేస్తుండగా మంటలు వచ్చాయి. అదే సమయంలో అక్కడ డీజల్, కెమికల్ డ్రమ్ములు ఉండటం.. వాటికి మంటలు అంటుకోవడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. దీంతో పక్కనే అపార్ట్‌మెంట్లలో ఉంటున్నవారు భయాందోళనకు గురయ్యారు. గ్యారేజ్‌లో ఉన్న మిగతా కెమికల్ డబ్బాలను అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొచ్చారు.

ఈ ఘటనలో 21 మంది అస్వస్థతకు గురైనట్లు పోలీసులు తెలిపారు. వారిలో 10 మంది అపస్మారస్థితిలో ఉన్నారని చెప్పారు. వారందరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

కెమికల్ డ్రమ్ముల కారణంగా పైఅంతస్తులకు మంటలు: డీసీపీబజార్‌ఘాట్‌లో ఘటనాస్థలాన్ని డీసీపీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో గ్యారేజ్ ఉంది. అక్కడ కారు రిపేర్ చేస్తుండగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో డీజల్, కెమికల్ డ్రమ్ములు ఉన్నాయి. దీంతో మంటలు వాటికి అంటుకుని అపార్ట్‌మెంట్‌లోని పైఅంతస్తులకు వ్యాపించాయి. అందులోని మూడు, నాలుగు అంతస్తుల్లో కొన్ని కుటుంబాలు అద్దెకు ఉంటున్నాయి. అగ్నిప్రమాదంతో పొగ వల్ల ఊపిరాడక కొందరు చనిపోయారు. ముగ్గురికి గాయాలయ్యాయి"అని చెప్పారు.

కార్తీక మాస పర్వదినాలు...

14/11/2023 మంగళవారం
కార్తీక మాస ప్రారంభము
15/11/2023 బుధవారం
యమ విదియ,భగినీ హస్త భోజనం అన్నాచెల్లుల పండుగ
17/11/2023 శుక్రవారం
నాగుల చవితి (భక్తులు స్వయంగా పాలు పోసుకోవచ్చు)
20/11/2023 సోమవారం
కార్తీక సోమవారం - 1
23/11/2023 గురువారం.
ఏకాదశి
24/11/2023 శుక్రవారం
క్షీరాబ్ధి ద్వాదశి
25/11/2023 స్థిరవారం.
శని త్రయోదశి
26/11/2023 ఆదివారం
కార్తీక పౌర్ణమి, జ్వాలా తోరణం
27/11/2023 సోమవారం
కార్తీక సోమవారం 2
30/11/2023 గురువారం
ఆరుద్ర నక్షత్రము
04/12/2023 సోమవారం
కార్తీక సోమవారం - 3
10/12/2023 ఆదివారం త్రయోదశి నందీశ్వర అభిషేకం
11/12/2023 కార్తీక సోమవారం - 4,మాస శివరాత్రి ।
12/12/2023 మంగళవారం.
అమావాస్య
13/12/2023 బుధవారం. పాలిస్వర్గం

వర్షం రాకపోయి ఉంటే భర్తను భార్యే చంపిందన్న నిజం బయటపడేదే కాదేమో

భార్యాభర్తల బంధం చాలా పవిత్రమైనది. కానీ ఇప్పటికాలంలో అక్రమసంబంధాల కారణంగా భార్యభర్తల బంధానికి బీటలు పడుతున్నాయి. అక్రమ సంబంధాల మాయలో పడి భాగస్వాములు ఒకరినొకరు అంతం చేసుకునే దిశగా వెళుతున్నారంటే దీని ప్రభావం ప్రజల మీద ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది. ప్రతిరోజూ వార్తలలో భార్యను చంపిన భర్త అని, భర్తను అంతం చేసిన భార్య అని చూస్తూనే ఉంటాం. ఇది కూడా అలాంటి సంఘటనే. ఓ భార్య తన భర్తను చంపేసి రెండు ముక్కలుగా చేసి మరీ అతన్ని హత్య చేసిన విషయం బయటపడకుండా కవర్ చేసింది. కానీ వర్షం కారణంగా ఆమె చేసిన పని గుట్టు రట్టయ్యింది. తమిళనాడు రాష్ట్రంలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి విపరాలిలా ఉన్నాయి.

తమిళనాడులోని తిరుచ్చిలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. తిరుచ్చిలో పూల వ్యాపారం చేసే ప్రభు అనే వ్యక్తికి 30ఏళ్లు. ఇతనికి వినోదిని అనే మహిళతో పెళ్లైంది. ప్రస్తుతం ఆమె వయసు 26ఏళ్లు. వీరికి ఓ కొడుకు, కూతురు కూడా ఉన్నారు. వినోదినికి 23ఏళ్ల భరత్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. వారిద్దరూ తరచుగా మాట్లాడుకునేవారు. వారి పరిచయం అక్రమ సంబంధానికి దారితీసింది. వినోదిని భరత్ తో కలసి మూడు నెలల కిందట సంధాయ్ గేట్ సమీపంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుంది. వారిద్దరూ అక్కడ రహస్యంగా కలిసేవారు. ఈ విషయం ఆనుకోకుండా ప్రభుకు తెలియంతో అతను వినోదిని వారించాడు. భరత్ తో సంబంధం వదిలిపెట్టాలని చెప్పాడు. అలా చెప్పిన తరువాత వారు ఉన్న ఇల్లు వదిలి వేరే ఇట్లో అద్దెకు చేరాడు. ఈ సంఘటన జరిగిన తరువాత వినోదిని భరత్ ను 10రోజుల పాటు అస్సలు కలవలేకపోయింది. దీంతో భర్తమీద కోపం పెంచుకుంది. తన సంతోషానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో భరత్ తో కలసి తన భర్త ప్రభును అంతం చేయాలని నిర్ణయించుకుంది.

తన భర్తను అంతం చేయడానికి తను ప్రేమించిన భరత్ తో పాటు భరత్ స్నేహితుల సహాయం తీసుకుంది. వారి ప్లాన్ లో భాగంగా వినోదిని ప్రభుకు పాలలో నిద్రమాత్రలు కలిపి ఇచ్చింది. ఆ తరువాత భరత్ సహాయంతో గొంతు పిసికి భర్తను హత్య చేసింది. మృతదేహాన్ని భరత్ స్నేహితుల సహాయంతో తీసుకెళ్ళి తిరుచ్చి-మదురై హైవే సమీపంలో తగలబెట్టాలని చూశారు. అయితే వర్షం రావడంతో తగలబెట్టలేకపోయారు. ఆ తరువాత మృతదేహాన్ని రెండు ముక్కలుగా చేసి మొంతెంను కావేవి నదిలో, మిగిలిన భాగాన్ని కొల్లిడం నదిలో విసిరేశారు. అనంతరం ఏమీ తెలియనట్టు మిస్తుకుండిపోయారు. కొన్నిరోజులు తరువాత ప్రభు తమ్ముడు తన అన్నను చూడటానికి ఇంటికెళ్లాడు. ప్రభు ఇంటికి రాలేదని, ఇప్పటికి 10రోజులు అయ్యిందని వినోదిని ప్రభు తమ్ముడితో చెప్పింది. అతను ఊరంతా వెతికి ప్రభు జాడ తెలియకపోయేసరికి పోలీసులను ఆశ్రయించాడు. పోలీసుల విచారణలో భాగంగా వినోదిని, ఆమె ప్రియుడు భరత్ చేసిన హత్య ఉదంతం బయటపడింది. ఈ సంఘటనకు సంబంధించి కేసు విచారణ జరుగుతోంది.

అధిష్టానం ఆదేశిస్తే అరకు పార్లమెంట్ అభ్యర్థి గా పోటీకి తాను సిద్ధం

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి ఖార్జున్ ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి గా గెలిపించుకోవాలన్న దేశప్రజల ఆశలకు అనుగుణంగా రాష్ట్రం నుంచి కూడా అత్యధిక పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కోవలసిన అవసరం ఉన్న నేపథ్యంలో అధిష్టానం ఆదేశిస్తే అరకు పార్లమెంట్ నుంచి యస్ పీ అభ్యర్థిగా పోటీ చేసం దుకు తాను సుముఖంగా ఉన్నట్లు అ పార్టీ యువజన కాంగ్రెస్ ఉపాధ్య క్షుడు, పీ సీ సీ డెలిగేట్ కొర్రా సూరిబాబు అన్నారు. చింతపల్లి మండల కేంద్రము లోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సోమ వారం సమావేశం అయిన సూరిబాబు తన మనసులోని మాటను పార్టీ శ్రేణుల ముందు వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. వందేళ్ల కు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రు లుగా చరిత్రలో గుర్తుండిపోయే కార్యక్రమాలు చేశారన్నారు. అటువంటి భారతదేశాన్ని ఇతర ప్రభుత్వాలు భ్రష్టు పట్టించాయన్నారు. దేశాన్ని గాడిలో పెట్టాలంటే మరలా కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసి కాంగ్రెస్ శ్రేణులలో జోస్ నింపారన్నారు.ఈ దశలో పాడేరు శాసనసభ, అరకు పార్లమెంట్ స్థానాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో పాడేరు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా వంతల సుబ్బారావు అభ్యర్థిత్వం దాదాపు ఖరారు కావడంతో అధిష్టానం ఆదేశిస్తే అరకు పార్లమెంట్ అభ్యర్థి పోటీకి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయన వెంట ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకపాటి వీరన్న పడాల్, ఆదివాసీ విభాగం రాష్ట్ర కో ఆర్డి నేటర్ వంతల గోపినాథ్, పార్టీ మండల అధ్యక్షులు లకే వెంకట రమణ, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేమల రాజేష్, పార్టీ సీనియర్ నాయకులు గెమ్మెలి రామ చందర్ రావు,. సామెల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత ఘనంగా గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల విగ్రహ నిలుపు కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఏకరాత్రి ఉత్సవం గా పేరు గాంచిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల నిలుపు మహోత్సవం శనివారం రాత్రి అత్యంత ఘనంగా జరిగింది. గౌరీ పరమేశ్వరుల ఆలయ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు అధ్వర్యంలో తీన్మార్, డిజె, బ్యాండ్ మేళం లతో అత్యంత ఘనంగా జరిగింది.ప్రతి ఏటాదీపావళి ముందురోజు శ్రీ గౌరీ పరమేశ్వరుల విగ్రహం నిలుపు కార్యక్రమం అనవాయితీగా వస్తుంది. అదే సాంప్రదాయంతో దీపావళి ముందు రోజు పరిదుబ్బు తీసుకొచ్చి గుడిలో నిలిపి అనంతరం అమ్మవారి విగ్రహాలకు ఉత్సవ కమిటి, చేవల బజార్ వద్ద వున్న రామాలయం కమిటీ వారు, అర్చకులు సుబ్రమణ్య శర్మ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మనోహర ఆర్కేడ్ నుండి శ్రీ గౌరీ పరమేశ్వరుల విగ్రహాన్ని పురవీధులు మీదుగా ఊరేగించి అనంతరం శతకంపట్టు వద్ద వున్న ఆలయం లో నిలుపు చేశారు.

ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటి ప్రధాన కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు,ట్రెజరర్ కొణతాల నూక మహాలక్ష్మినాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ,కొణతాల ప్రసాద్,దాడి కృష్ణ,పి. వి. సత్యనారాయణ, సూరిశెట్టి నర్సింగరావు, కాంట్రేగుల విన్ను, కొణతాల కృష్ణంరాజు, బుద్ధ బూలోకనాయుడు, పాలిమేర శ్రీను, కే.ఎం. నాయుడు, పిల్లా సత్యనారాయణ, చదరం శ్రీను,మద్దాల చిరంజీవి,బుద్ధ సంతోష్, గండేపల్లి మురళి, పాలిమేర రవి,దాడి కిరణ్,పెంటకోట లక్ష్మీనారాయణ, మల్ల రాజు,పాలమరిశెట్టి సూర్య,దొడ్డి జవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవిఆర్ ఇంట దీపావళి సంబరాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల ఇండస్ట్రీస్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) గృహమునందు దీపావళి సంబరాలు అంబరాన్ని తాకాయి. దీనిలో భాగంగా ఎంవిఆర్ ఇంటిని ఎంతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా జిల్లా వాసులకు, అభిమానులకు, త్రేయోభి లాషులకు, ట్రస్ట్ సభ్యులకు, యువసేన సభ్యులకు, సంజా బాబు టీంకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హిందూ మతంలో ముఖ్యమైన పండుగలు దీపావళి ఒకటని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణాసంచా కాల్చి దీపావళిని జరుపుకుంటారన్నారు. ఇంట్లో ని ప్రతికూల శక్తులను తొలగించి... నూతన వెలుగులు తీసుకువచ్చే గొప్ప పండుగని అన్నారు. ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ అమావాస్య రోజున ఈ పండుగ ను జరుపుకుంటారన్నారు. సరకాసురుని సంహారంతో ఈ పండుగ మొదలవుతుందన్నారు.. లక్ష్మీదేవిని పూజించారు. అమ్మవారు అనుగ్రహం పొందే విధంగా, మట్టి ప్రమిదలలో నువ్వుల నూనె ను పోసి వెలిగించి పండుగను ప్రారంభించారు. దీనితో గృహము అంతా దీపకాంతులతో కనులు మిరమిట్లు గొలిపేట్లుగా ముస్తాబయింది. అనంతరం భారీ స్థాయిలో మందుగుండు సామగ్రిని కాల్చి, కుటుంబ సభ్యుల నడుమ ఎం.వి.ఆర్ పండుగ ను జరుపుకున్నారు.

పంచాంగం
మంగళవారం 14-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం
తిథి : శు. పాడ్యమి సా. 01.54
నక్షత్రం : అనూరాధ తె. 04.20
వర్జ్యం : ఉ. 07.16 ల 08.52

తిరుమలకు పాదయాత్ర చేపట్టిన ఎమ్మెల్సీ రఘురాజును సత్కరించిన సూకాంబిక ఆలయ కమిటీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జయహో జగన్.. ఫలో తిరుమల యాత్ర అంటూ పాదయాత్ర నిర్వహిస్తున్న విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అనకాపల్లి చేరుకున్న సందర్భం గా అనకాపల్లి శ్రీ సూకాంబిక అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ఆయనకుస్వాగతం పలికి అమ్మవారికి పూజలు జరిపించారు. అనంతరం ఆయనను కొణతాల మురళీకృష్ణ, అనకాపల్లి ఎంపీపీ గొల్లసూరిబాబు లు ఆలయ మర్యాదలతో సత్కరించారు.. అనంతరం షణ్ముఖ స్వీట్స్ భాను అధ్వర్యంలో అమావాస్య పూజలు నిర్వహించి అమ్మవారికి చక్రపొంగలి,పులిహోర , పెరుగువడలు, పరమాణ్ణం వంటి పిండి వంటలు సమర్పించారు. ఈ సందర్భంగా కడిమిశెట్టి రాధా స్వయంగా శ్రీ లలితా సహస్ర నామాలతో లిఖించిన చీరను ఆమె కుమారుడు కడిమిశెట్టి గణేష్, నైనా దంపతులు బహుకరించగా ఆ చీరను అమ్మవారికి అలంకరించారు.దీపావళి సందర్భంగా ఆలయం అంతా దీపాలు వెలిగించి రంగ వల్లులతో అలంకరించారు.సిబ్బంది బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమం లో శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ కేయం. నాయుడు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవింద,ఫోకస్ పేపర్ నిర్వాహకులు బుద్ధ మోహన్, ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు,పీలా లక్ష్మి శ్రీనివాస్, మల్లవరపు ఈశ్వరావు, అర్చకులు యానమండ్ర శ్రీనివాసు, పెంటకోట అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నవంబరు 15న విజయవాడలో జరుగు ప్రజా రక్షణభేరి సభను జయప్రదం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):

ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ ఈ నెల 15వ తేదిన విజయవాడలో జరుగుతున్న ప్రజా రక్షణభేరికి ప్రజానీకం పెద్దఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయవలసినదిగా సిపిఎం విశాఖ జిల్లా కమిటీ కార్యదర్శి ఎం.జగ్గునాయుడు కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ తరగతుల ప్రజల సమస్యలపై ఇప్పటికే ప్రజారక్షణభేరి పేరుతో 3 బస్‌యాత్రలు అక్టోబరు 30వ తేదిన నుండి నిర్వహించామన్నారు. దీనికి ముగింపుగా నవంబరు 15తేదీ ఉదయం 10.00గంటలకు విజయవాడ బిఆర్‌టిఎస్ ఫుడ్ జంక్షన్ నుండి ఎం.బి. స్టేడియం వరకు భారీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కా? సీతారాంఏచూరి గారు, పాలిట్‌బ్యూరో సభ్యులు కా? బి.వి.రాఘవులు గారు, కేంద్ర కమిటీ సభ్యులు కా? ఎం.ఎ. గఫూర్ గారు, ఎస్.పుణ్యవతి, మాజి రాష్ట్ర కార్యదర్శి కా? పి.మధు తదితరులు ముఖ్య అతిధులుగా ప్రసగిస్తారని తెలిపారు.

దేశంలో నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన పార్టీలు నోరు విప్పటం లేదన్నారు. విభజన చట్టంలోని పేర్కొన్న ప్రత్యేక హోదా, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి నిధులు, ఉన్నత విద్యాసంస్థలు, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టుగానూ, ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్మాణానికి నిధులు ఇస్తామని చెప్పి, ఆంధ్రరాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో సఖ్యంగా వ్యవహరించడం, విశాఖ స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తామన్న మోడీ ప్రభుత్వంతో అంటకాగాడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి దానికి వత్తాసుపలుకుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీల వైఖరిపై ప్రజల్లో అవగాహన కల్పించి ఈ రాష్ట్ర అభివృద్ధికై పోరాడం కోసం సిపిఎం తలపెట్టిన ప్రజా రక్షణ భేరిని జయప్రదం చేయాలని కోరారు.

మహిళపై సామూహిక అత్యాచారం.. ఐదుగురి అరెస్టు

ఆగ్రా: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రాలో ఓ మహిళపై దారుణం జరిగింది. ఓ హోటల్‌లో పనిచేస్తున్న మహిళపై శనివారం రాత్రి సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనలో ఐదుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి వేళ బాధితురాలి నుంచి తమకు ఫోన్ కాల్ రావడంతో హోటల్ వద్దకు వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాధితురాలు అదే హోటల్‌లో ఉద్యోగి అని.. ఓ మహిళతో పాటు ఐదుగురు వ్యక్తులు ఆమెను చుట్టుముట్టి కొట్టినట్లుగా పీడియోలో రికార్డయినట్లు ఆగ్రా సదర్ పోలీస్ స్టేషన్ ఏసీపీ అర్చనా సింగ్ తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ తెలిపారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 14-11-2023

కార్తీక మాసం ప్రత్యేకత

కార్తీక మాసం వస్తే ఆధ్యాత్మిక సొరభాలు.. దీపాల సందళ్ళు.. ఆలయ సందర్శనలు.. శివనామ స్మరణలు.. ప్రతి రోజు ప్రత్యేకమే. ప్రతి తిథి విశిష్టమే! ఆధ్యాత్మికంగా పరమ పవిత్రంగా భావించే కార్తీక మాసం రేపటి నుంచి ప్రారంభం. తెలుగు మాసాలు..తిథుల లెక్కల ప్రకారం కార్తిక మాసంలో వచ్చే ప్రతి రోజూ ప్రత్యేకమైనదే. ఆధ్యాత్మికంగా విశిష్టతలు సంతరించుకున్నదే. శివునికి అత్యంత ప్రీతిపాత్రమైనదిగా చెప్పుకునే కార్తీకం విష్ణుమూర్తికి ఇష్టమైన మాసమే అని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ మాసం ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లుతుంది. ఆధ్యాత్మికతను ఇష్టపడని వారికి ఈ మాసంలో భక్త జనకోటి చేసే పూజలు.. అందుకోసం పాటించే విధానాలలో శాస్త్రీయత కనిపిస్తుంది. అవును.. కార్తీక మాసంలో దేవుని మీద నమ్మకంతో చేసే ప్రతి కార్యక్రమం సకల మానవాళికి ఆచరించదగ్గ కార్యక్రమం. దేవుని నమ్మినా.. నమ్మకపోయినా ఈ మాసంలో ఆధ్యాత్మికంగా పాటించే విధి విధానాలలో ఎంతో ప్రయోజనం ఉంటుంది.

సనాతన ధర్మంలో ఆయనములు రెండు ఉన్నాయి. అవి ఉత్తరాయణం.. దక్షిణాయణం. ఉత్తరాయణంలో మాఘ మాసానికి ఎంతటి ప్రాధాన్యం ఉందో.. దక్షిణాయణంలో కార్తీక మాసానికి అంతటి విశిష్టత ఉంది. ముఖ్యంగా హిందువుల కు ఇది చాలా పవిత్రమైన నెల. ఈ పుణ్య మాసం హరిహరులు ఇద్దరికీ అత్యంత ప్రీతికరమైనది. ఈ మాసంలో చేసే శివారాధనకు విశేష పుణ్యఫలం లభిస్తుందని కార్తీక పురాణం చెబుతోంది. కార్తీక మాసంలో స్నానం, దానం, దీపారాధన, జపం, అభిషేకం చేయాలి. ప్రత్యేకించి సూర్యోదయానికి ముందు చేసే స్నానాలు, ఆ తర్వాత చేసే దానాలు, ఉపవాసాలకు గొప్ప శక్తి ఉందని స్కంద పురాణ అంతర్గతంగా ఉన్న కార్తీక పురాణం వివరిస్తోంది. దీపారాధన చేస్తే పాపాలు తొలగి పుణ్యఫలం లభిస్తుంది. ఈ మాసంలో నక్షం లేదా ఉపవాసం ఆచరించగలిగితే ఆరోగ్యం, దైవచింతన పరంగా శుభాలు కలుగుతాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి.

పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. ఉపవాసం, స్నానం, దానం మామూలుగా చేసేటప్పటికంటే కార్తీకమాసంలో ఎన్నో రెట్లు ఫలాన్ని ఇస్తాయి. వైకుంఠ వాసుడు పరమశివునికి ఈ మాసం ప్రీతిపాత్రం. ఎన్నో వేల సంవత్సరాలుగా హిందువులు శుభప్రదమైన మాసంగా భావిస్తూ కార్తీక మాసంలో ప్రత్యేక ఉపవాస దీక్షలు చేస్తూ మోక్షం కోసం ఆ పరమేశ్వరుడిని కొలుస్తుంటారు. అయితే హిందువులు సంప్రదాయంగా పాటిస్తూ వస్తున్నా ఇటువంటి విధానాల్లో కొంత ఆరోగ్యం, కొంత శాస్త్రీయత ఉంది. రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళాలతో పూజలు, అమ్మవారికి లక్షకుంకుమార్చనలు విశేషంగా జరుపుతూ ఉంటారు. అలా విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై సంతోషం కలిగిస్తాడు. కాబట్టి ఆ స్వామికి 'ఆశుతోషుడు' అని పేరు.

విష్ణువునకు తులసి దళాలు, మల్లె, కమలం, జాజి, అవిసెపువ్వు, గరిక, దర్భలతోను శివుని బిల్వ దళాలతోనూ, జిల్లేడు పూలతోనూ అర్చించిన వారికి ఇహపర సౌఖ్యాలతోబాటు ఉత్తమగతులు కలుగుతాయి. శక్తిలేని వారు ఉదయం స్నానం చేసి, రాత్రికి మాత్రం భోజనం చేయకూడదు. పాలు పళ్ళు తీసుకోవచ్చు. ఆధ్యాత్మికపరంగా ఈ కార్తీక మాసం ఆరోగ్యప్రదమైన మాసం. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ సోమవారం నాడు ఉపవాసం చేసి, రాత్రి పూట నక్షత్ర దర్శనం చేసి భోజనంతో ముగిస్తారు. తద్వారా ప్రజలకి అష్టైశ్వర్య ప్రాప్తి కలుగుతుందని 'ధర్మసింధువు' గ్రంథం తెలుపుతున్నది. దీపారాధనలకు తప్ప నువ్వుల నూనె ఏ అవసరాలకు కూడా ఉపయోగించరాదు.

ఈ కార్తీకమాస వారాలలో సోమవారానికి ప్రత్యేకత ఉన్నది. సోమవారానికి చంద్రుడు అధిపతి. దేవతలలో ప్రథముడైన అగ్ని నక్షత్రాలలో మొదటిదైన కృత్తికను అధిపతిగా ఉండటం, చంద్రుడు పూర్తుడై ఈ నక్షత్రం మీద ఉండటం వల్ల కార్తీకమాసంలోని సోమవారాలకు విశిష్టత కలిగింది. చంద్రుని వారమైన ఈ సోమవారం శివునికి ఎంతో ప్రీతికరమైనది. ఈ సోమవార వ్రతవిధి ఆరు రకాలుగా ఉంటుంది. అవి ఉపవాసము, ఏకభుక్తము, నక్తము, అయాచితము, స్నానము, తిలదానము. శివకేశవులకు ప్రీతికరమైన మాసం కాబట్టి ఈ మాసంలో చేసే పూజలు వారివురి అనుగ్రహం కలిగిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

కార్తీక మాసంలో ముఖ్యంగా చెప్పుకోవలసినది దీపారాధన. ప్రతి రోజూ రెండు పూటలా దీపాన్ని వెలిగించి భక్తితో భగవంతుడిని ప్రార్థిస్తారు. దీపాన్ని ఎలా వెలిగించాలి అనే దానిలోనూ నియమాలు ఉన్నాయి. ఇష్టం వచ్చినట్టు దీపారాధన చేయకూడదు. దానికి పురాణాల్లో ఒక విధానాన్ని నిర్దేశించారు. తెల్లవారుజామునే స్నానాదులు ముగించి సూర్యోదయం కంటే ముందే తులసి కోట ముందు దీపారాధన చేయాలి. ఇలా ఉదయాన్నే ఉంచిన దీపం విష్ణువుకు చెందుతుందని చెబుతారు. అదేవిధంగా సాయంత్రం సంధ్యా సమయంలో దీపాన్ని వెలిగించాలి. ఈ దీపం తులసి మాతకు చెందుతుందని అంటారు. అసలు దీపారాధన చేసేది విష్ణువు కోసమే. ప్రతి నెలలోనూ విష్ణువుకు ఒక పేరు ఉంటుంది. కార్తీక మాసంలో దామోదరుడుగా పిలుస్తారు. విష్ణువు ఆషాఢ శుద్ధ ఏకాదశినాడు యోగనిద్రలోకి వెళ్లి, కార్తీక శుద్ధ ఏకాదశినాడు నిద్రలేస్తాడని అంటారు. అందుకే కార్తీకమాసంలో వచ్చే ఏకాదశి ప్రత్యేకమైనదిగా చెబుతారు. ఇక దీపాల విషయానికి వస్తే కార్తీక మాసంలో చేసే దీపారాధన వలన గత జన్మలో చేసిన పాపాలూ తొలిగిపోతాయని అంటారు. కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులతో దీపాన్ని వెలిగిస్తారు. ఇది సంవత్సరం మొత్తం విష్ణుమూర్తికి దీపారాధన చేసిన ఫలితాన్నిస్తుందని పండితులు చెబుతారు. దీపం పరబ్రహ్మ స్వరూపంగా చెబుతారు. చీకట్లు పారద్రోలే దీపం..భక్తుల కష్టాలనూ పారద్రోలుతుందని నమ్ముతారు. ఇక ఆలయాల్లో సాయం సంధ్యా సమయంలో ఆకాశదీపాన్ని వెలిగిస్తారు. దీపాన్ని స్తంభం పై ఎత్తుగా ఉంచుతారు. ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టత ఉన్న ఆకాశదీపం.. శాస్త్రీయంగానూ చాలా ఉపయోగకరం. కార్తీకమాసం వర్షాకాలం వెళ్లిపోయాకా వస్తుంది. వర్షాలతో ప్రకృతి అంతా నీటిలో నానిపోతుంది. అయితే, ఇదే సమయంలో వివిధ రకాల కీటకాలు వృద్ధి చెందుతాయి. వాటిని దీపాలు ఆకర్షిస్తాయి. ఆ దీప కాంతి వేడికి అవి అక్కడే ఆగిపోతాయి. అందుకే దీపాల్ని వెలిగించడం ఉపయోగకరం. ఆకాశదీపం కూడా అదే విధానం.. దైవం చెడునుంచి రక్షించేది అనేగా భావిస్తాం. దీపం కూడా ఆ పని చేస్తుంది. పూర్వం ఆలయాలు దాదాపుగా ఊరికి అటు చివర ఇటు చివర ఉండేవి. చిన్న చిన్న ఊళ్లు ఉండేవి. అక్కడి ఆలయాల్లో ఎత్తుగా వెలిగించి ఉంచే దీపం ఊరంతా కాంతిని పంచడమే కాకుండా కీటకాలను అక్కడే ఆకర్షించి ఊళ్లలోకి వెళ్ళకుండా చేస్తాయి.

ఆశ్రమానికి వచ్చే విద్యార్థులకు ఉద్యోగాల పేరిట టోకరా

కటక్: ఓ ఆశ్రమానికి భక్తుడిగా వెళ్తూ, అక్కడ అందరికీ తనను తాను కేంద్ర మంత్రి పీఏగా, మాజీ మంత్రి రఘునాథ్ మొహంతి మేనల్లుడుగా పరిచయం చేసుకుని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశాడో ప్రబుద్ధుడు. అదీ అన్నీ కేంద్ర ప్రభుత్వ సంస్థలు కావడంతో ఎగబడి మరీ 60 లక్షల వరకు డబ్బులు ఇచ్చిన వాళ్ళు లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు అయిన ఇండియన్ రైల్వేస్ అండ్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్-ఐఓసీఎల్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురి యువకు లను 60 లక్షలకు పైగా మోసం చేసిన వ్యక్తిని కటక్ పోలీసులు అరెస్ట్ చేశారు.

ఒడిస్సాలోని బాలాసోర్ జిల్లాలోని బలియాపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బలరామ్ నగర్ అనే గ్రామం ఉంది. ఆ గ్రామానికి చెందిన సంతోష్ మహారి అలియాస్ సంతోష్ మొహంతి ఈ మోసాలకు పాల్పడ్డట్టు గుర్తించారు. బరంగా పరిధిలోని త్రిసూలియాలో పరిధిలోని బ్రాహ్మణిగావ్ కు చెందిన నరేంద్ర సింగ్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి అరెస్టు చేసినట్లు పోలీసులు వివరించారు.

చింతామణి పరిధా ఆశ్రమ భక్తుడిగా

నరేంద్ర సింగ్ ఫిర్యాదు లో వెల్లడించిన వివరాల ప్రకారం సంతోష్ మహారి త్రిసూలియా గ్రామం లోని దర్వాపట్టు హనుమాన్ బాబా-చింతామణి పరిధా ఆశ్రమానికి నివాసానికి తరచూ వెళ్లేవాడు. అక్కడ అందరికీ సంతోష్ తనను తాను కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పీఏగా, మాజీ మంత్రి రఘునాథ్ మొహంతి మేనల్లుడుగా పరిచయం చేసుకునేవాడు. కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పీఏగా, మాజీ మంత్రి రఘునాథ్ మొహంతి మేనల్లుడుగా పరిచయం చేసుకోవడం తో అందరూ సంతోష్ మొహారి తో పరిచయం కోసం ఎగబడ్డారు. అదే క్రమంలో ఏప్రిల్లో తన కొడుకు, బంధువులకు ఇండియన్ రైల్వే, ఐఓసీఎల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని హనుమాన్ బాబాకు సంతోష్ చెప్పాడు. దీంతో హనుమాన్ బాబా తన నమ్మినోళ్లకు కూడా సంతోష్ కు పరిచయం చేసి ఉద్యోగాల గురించి వారందరికీ వివరించాడు. అదే సమయంలో సంతోష్ ను అందరూ నమ్మడం, ఆయన ఉద్దేశ్యాన్ని ఎవరూ అనుమానించకపోవడం తో పలువురు అనేక లావాదేవీల ద్వారా సంతోష్ అకౌంట్ కు 60 లక్షల రూపాయలను బదిలీ చేశారు.

నకిలీ అపాయింట్మెంట్ ఇచ్చి మరీ మోసం

ఉద్యోగం కోసం డబ్బులు ఇచ్చిన సంతోష్ బాధితుల్లో ఒకరికి నకిలీ సెలక్షన్ రైల్వే జాబితాను పంపి, త్వరలోనే అపాయింట్మెంట్ లెటర్స్ అందజేస్తానని హామీ ఇచ్చాడు సంతోష్. అలానే నకిలీ అపాయింట్మెంట్ కూడా ఇచ్చేశాడు. అదే సమయం లో బాధితులకు అపాయింట్మెంట్ లెటర్ రాకపోవడంతో సంతోష్ ను ఫోన్ల సంప్రదించేందుకు ప్రయత్నించారు డబ్బులు ఇచ్చిన బాధితులు. అయితే ఎవరి ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకోకపోవడమే కాకుండా మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో నరేంద్ర కటక్ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నరేంద్ర ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులకు విస్తు పోయే నిజాలు తెలిసాయి. సంతోష్ తనను తాను పీఏ గా పరిచయం చేసుకుని మంత్రికి పీఏ, రక్షణ సిబ్బందికి వ్యక్తి గత సలహాదారు, డీఆర్డీఓ ఉద్యోగి వంటి విభిన్న గుర్తింపులతో బాధితులకు పరిచయం చేసుకున్నట్టు గుర్తించారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు ఇప్పించడానికి, వారిని ఒప్పించేందుకు ఉన్నత స్థాయిలో తన ప్రభావాన్ని చెప్పుకున్నాడని కూడా పోలీసులు నిర్ధారించారు.

సంతోష్ మొహార్ నుంచి ల్యాప్టాప్, వివిధ మోడల్లు, చెందిన 8 మొబైల్ ఫోన్లు, 13 సిమ్కార్డులు, ఒక హార్డ్ డ్రైవ్, రెండు పెన్డ్రైవ్లు, వివిధ బ్యాంకులకు చెందిన 5 పాస్బుక్లు, 5 చెక్ బుక్ లు, 18 డెబిట్ కార్డులు, రెండు పాన్ కార్డులు, ఒక ఆధార్ కార్డు, ఒక గుర్తింపు కార్డును స్వాధీనం చేసుకున్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, DRDO, విజిలెన్స్ విభాగానికి చెందిన రెండు నకిలీ సర్టిఫికేట్లను కూడా స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

పింఛన్ కోసం ఎదురు చూపులు

రాచికమతం, (విశాఖ సమాచారమ్): సచివాలయ సిబ్బంది నిర్వాకం వలన మండలంలో కవగంటం గ్రామంలో ఐదుగురు పించిన్ దారులు ఈనెల పింఛను సొమ్ముకు నోచుకోలేదు. మండలంలో కొమెర సచివాలయ పరిధిలోగల కవగంటం గ్రామపంచాయతీలో నలుగురు వృద్ధులు, ఒక వికలాంగుడుకు నేటికీ పించెను అందకపోవడంతో సర్పంచు దారిని సూర్యకుమారి, సచివాలయ కన్వీనర్ దానిరి వరహాలు అవేదన వ్యక్తం చేస్తున్నారు .దీంతో సచివాలయ సిబ్బందిని సర్పంచు అడిగి తెలుసుకోగా వీరికి పింఛన్లు నేటికీ అందలేనట్లు తెలిపారు. వాలంటీర్సును అడగగా మా లాగిన్ లో వచ్చిన పెన్షన్లన్నీ కూడా పంపిణీ చేయడం జరిగిందని అయితే వెళ్ళేరు, సచివాలయ సిబ్బంది ఇవ్వవలసిన పెన్షన్లు మాత్రమే ఉండిపోయాయని అవి ఇవ్వటానికి నేటి వరకు రాకపోవడం వలన వారికి పెన్షన్లు అందలేదని వాలంటీర్స్ సింహాచలం ,ఉమాదేవి తదితరులు తెలిపారు. గ్రామానికి చెందిన బీరా బావనమ్మ, బొట్ట చిన్న తల్లి, దానరి నూకాలమ్మ, శానాపతి కొండమ్మ, వృద్ధాప్య పింఛన్లు కాగా రబ్బా సత్తిబాబు వికలాంగు పెంచను పొందలేకపోయారు. దీంతో నెలకు ఒకమారు అందించే పెన్షన్ అందక పోవడం తో లబోదిబో మంటున్నారు. ఐదుగురి యొక్క పెన్షన్ కు సచివాలయ సిబ్బంది లాగిన్ లో ప్రతినెలా వచ్చి ఇస్తున్నారన్నారు. ఈనెల సచివాలయ సిబ్బంది ఏ ఒక్కరు ఐదో తారీకు లోపు ఇవ్వవలసిన పెన్షన్ నేటి వరకు కౌగుంట గ్రామానికి సచివాలయ సిబ్బంది ఏ ఒక్కరు రాకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, మొదలగు పింఛను దారులందరికీ ప్రతినెల 1వ తారీఖునే పెన్షన్ సొమ్మును గ్రామాలకు పంపిస్తే ఆ సొమ్మును వాలంటీరు ద్వారా చెల్లించే పెన్షన్ పూర్తిగా చెల్లించగా వెల్ఫేర్ లాగిన్ లో సచివాలయ సిబ్బంది ఇవ్వవలసిన బెడ్ రెస్ట్ లో అలాగే వేలిముద్ర పడని వారందరికీ ప్రతినెల సచివాలయ సిబ్బంది వచ్చి ఇచ్చేవారన్నారు . అటువంటిది ఈనెల పై 5గురు సభ్యులకు ఇవ్వకపోగా వారు తమ కు ఫిర్యాదు చేశారన్నారు.

అయితే సచివాలయం సిబ్బంది కనీసం గ్రామం వైపు కన్నెత్తి చూడకపోవడం చాలా దారుణం అన్నారు .నేటికీ వారి పెన్షన్స్ అందకపోవడంతో సర్పంచు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఐదుగురు పెన్షన్లు బాధ్యులు ఎవరైతే వారే ఈ సొమ్మును చెల్లించాలని లేనిపక్షంలో లబ్ధిదారులను తీసుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని సర్పంచ్ హెచ్చరించారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ వ్యవస్థ పైన పర్యవేక్షణ కూడా కరువైనట్లే కనిపిస్తుందన్నారు. కొమ్మెర సచివాలయ సిబ్బంది ఏ ఒక్కరూ సరిగా పనిచేయడం లేదని పత్రిక ముఖంగా, అలాగే ప్రత్యక్షంగా కూడా కొంతమంది అధికారులకు ఇదివరకే తెలియపరచడం జరిగిందన్నారు .అయినప్పటికీ వారి పనితీరులో ఎటువంటి మార్పు లేదని ఆయన అవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పంచాయతీకి సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న ఏ సంక్షేమ పథకం అందక పోయినా తాను ఎట్టి పరిస్థితిలో క్రమంచేది లేదని గతం నుంచి చెప్పూనే వస్తున్నాను అన్నారు .ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ సిబ్బందిపై తక్షణమే చర్యలు చేపట్టాలని బాధ్యుల పైకలెక్టర్ నివేదిక పంపాలని పత్రిక ముఖంగా మండల స్థాయి అధికారులను కోరుతున్నాము. దేవుడు వర మిచ్చిన పూజారి సెలవు ఇవ్వలేడు అన్న చందాగా సచివాలయ సిబ్బంది పరిస్థితి మారిందని సర్పంచ్ అవేదన వ్యక్తంచేశారు.

నేటి నుండి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గల శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులు పాటు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని వి.ఆనంద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామని, జూనియర్ విభాగంలో 6, 7వ తరగతులు, సీనియర్ విభాగంలో 8, 9, 10 తరగతి తరగతులకు పోటీలు నిర్వహిస్తామన్నారు.ఈనెల 14న బాలల దినోత్సవం,15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖులు,17న కవి సమ్మేళనం, దిశా చట్టం, 18న చిత్రలేఖనం క్విజ్, 19న మహిళా సాధికారత పై చర్చ, 20న డిజిటల్ గ్రంథాలయం పై విద్యార్థులకు అవగాహన,ముగింపు సభను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాలలో విద్యార్థులు, పాఠకులు,యువతి, యువకులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటినుండి లలితాపీఠంలో శ్రీ కాళీ కాలభైరవుని పూజలు ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం నగరం లోని అక్కయ్య పాలెం లలిత నగర్ లో ఉన్న లలిత పీఠము ఈ రోజు నుండి కార్తీక మాసంలో ప్రతిరోజు సాయంత్రం 6 గ.ల కు (ప్రదోష కాలంలో) శ్రీ కాళీ కాల భైరవ ల కు ఏకవార పంచామృత అభిషేకం జరుగును ఒక రోజు కి 100 రుసుము మాత్రమే, స్వామి వారీ పూజ కార్యక్రమం శ్రీ కుర్తాళము పిఠాధిపతులు పరమహంస పరివ్రజాకా చార్యులు, నడిచే దైవము, శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి వారీ ఆశీస్సులు లతో మేనేజర్ కృష్ణ శర్మ మరియు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రతి రోజు పూజ కార్యక్రమం లలో పాల్గొను వారు 9849286779, సంప్రదించగలరు.

దాండేపూడిలో బాబు మూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

రాచికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో ఈరోజు దొండపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు గట్రెడ్డి ఎరుకు నాయుడు తదితరుల ఆధ్వర్యంలో బాబు మూరిటీ భవిష్యత్తు గ్యారంటీని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అందజేసినటువంటి పథాలును ప్రజలు కు అందజేశారు. పార్టీ భవిష్యత్తులో గ్యారంటీగా అమలు చేసేటువంటి హామీ కరపత్రాలను కూడా ప్రజలు కు అందజేశారు.

జడ్పిటిసి నిధులతో మురుగునీటి కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

రాచికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలోని కొమ్మెర పంచాయతీ కొమెర గ్రామంలో జడ్పిటిసి నిధులతో మురుగునీటి కాలువల నిర్మాణ పనులను స్థానిక ఎంపీపీ పైలరాజు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ శాసనసభ్యులు ప్రభుత్వ వైపు కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు జడ్పిటిసి తలారి రమణమ్మ నిధుల నుంచి 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం వరకు ఈ పనులను ఇక్కడ ఈ రోజు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఐటి వింగ్ అధ్వర్యంలో లో జగన్ అన్నప్రగతి పదం పోస్టర్ రిలీజ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ఐటి వింగ్ అధ్వర్యంలో లో జగన్ అన్న ప్రగతి పదం పోస్టర్ రిలీజ్ చేయటం జరిగింది, విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ఎమ్మెల్సీ పంచికృష్ణ శ్రీనివాస్, రాష్ట్ర అదనపు కర్యదర్శి రవి రెడ్డి, సీనియర్ నాయకులు అక్కర్మాని వెంకట్రావు, ఐటి వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లు మధు సంపత్, రవికాంత్, గిరిధర్, కార్య దర్శి జగదీష్, జిల్లా ఐటి అధ్యక్షులు బొండ ఉమ, మెంబెర్స్ రమేశ్, శ్రీనివాస్ , సూరిబాబు, నరేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి లారీ బీభత్సం

బైక్‌ను గుద్ది ఏకంగా 30 కి.మీ ఈడ్చుతెళ్లి

ఏలూరు, (విశాఖ సమాచారమ్): కొయ్యలగూడెం గ్రామంలో అర్ధరాత్రి ఓ లారీ బీభత్సం సృష్టించింది. రోడ్ సైడ్ పార్క్ చేసి ఉన్న ఆరు ద్విచక్ర వాహనాలను లారీ ఢీకొట్టింది. ఒక ద్విచక్ర వాహనాన్ని ఈడ్చుకుంటూ లారీ డ్రైవర్ వెళ్లడం సంచనలంగా మారింది. ఏకంగా 30 కిలో మీటర్ల మేర లారీ బైక్‌ను ఈడ్చుకెళ్లడం గమనార్హం. దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద లారీని పోలీసులు అడ్డుకున్నారు. అయితే పోలీసులు అడ్డు రాగా.. వారిని కూడా ఢీకొట్టేందుకు లారీ డ్రైవర్ యత్నించారని తెలుస్తోంది. ఎట్టకేలకు దేవరపల్లి పోలీసులు లారీని స్టేషన్‌కి తరలించారు.

ఇక తెలంగాణలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున గగన్ పహడ్ వద్ద లారీని బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. శంషాబాద్ వైపు రోడ్డు మలుపు తీసుకుంటున్న లారీ సడన్గా రోడ్డుపైకి రావడంతో వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై ఉన్న వ్యక్తి లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోవడంతో కొద్దిదూరం వరకు వాహనాన్ని ఈడ్చుకెళ్లింది. దీన్ని గుర్తించి లారీ డ్రైవర్ లారీని రోడ్డు మధ్యలో వదిలేసి పారిపోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా

ప్లాస్టిక్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పెదగంట్యాడ ఆటోనగర్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఎవర్‌గ్రీన్ పాలిమర్స్ ప్లాస్టిక్ కర్మాగారంలో మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా కర్మాగారంలో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. మూడు అగ్నిమాపక యంత్రాలతో నిబ్బంది మంటలను అదుపు చేశారు.

మందుబాబు వీరంగం

కోలిన బ్రాండ్ ఇవ్వలేదని వైన్‌షాప్‌కి నిప్పు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో ఓ మందుబాబు వీరంగం సృష్టించాడు. తాను కోరిన బ్రాండ్ ఇవ్వలేదని ఏకంగా వైన్ షాపుకే నిప్పంటించాడు. ఈ ఘటన విశాఖలోని కొమ్మాది జంక్షన్ సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కొమ్మాది సాయిరాం కాలనీకి చెందిన గుమ్మడి మధు పూటుగా మద్యం సేవించి వైన్‌షాప్ వద్దకు వచ్చాడు. దుకాణంలో లేని బ్రాండ్ అడగడంతో సిబ్బంది ఇవ్వలేకపోయారు. దీంతో ఆగ్రహించిన మధు.. లీటర్ బాటిల్‌లో పెట్రోల్ తెచ్చి, వైన్‌షాపులోకి పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో దాదాపు రూ.2 లక్షల విలువైన మద్యం బాటిళ్లు, కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, ఫ్రిజ్ కాలిపోయాయి. వైన్‌షాప్ సిబ్బంది భయంతో బయటకు పరుగులు తీయగా.. స్థానికులు అప్రమత్తమై నిందితుడిని పట్టుకున్నారు. సమాచారం తెలుసుకున్న పీఎంపాలెం పోలీసుల ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

5 రూపాయిలు పంపేమని రూ.లక్ష కాజేశాడు

అమరావతి, (విశాఖ సమాచారమ్): ఆన్‌లైన్‌లో మనం తెలిసీ తెలియక చేసే తప్పులే చివరకు తిప్పలు తెస్తున్నాయి. మన కష్టార్జితాన్ని మోసగాళ్లు దోచుకునేందుకు ఇవి అవకాశం ఇస్తున్నాయి. బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు రోజు రోజుకూ కొత్త మార్గాలు అన్వేషిస్తున్న కేటుగాళ్ల వలకు చిక్కకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. మన సమాచారాన్ని పంచుకుంటే తీరని నష్టం జరుగుతుందని ఇటీవల నగరంలో నమోదవుతున్న కేసులే ఇందుకు తార్కాణం. మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి.

త్వరగా ఇంటికి వస్తుందన్న ఆత్రుతతో..

విజయవాడ రామవరప్పాడుకు చెందిన ఓ మహిళకు పదేళ్ల నుంచి పాస్‌పోర్టు ఉంది. చిరునామా మార్చి రెన్యువల్ చేసుకునేందుకు గత నెలలో విజయవాడలోని పాస్‌పోర్టు కేంద్రంలో దరఖాస్తు చేశారు. సిద్ధమైన తర్వాత పోస్టులో ఇంటికి పంపిస్తామని అధికారులు చెప్పారు. తర్వాత కొన్ని రోజులకు పోస్టల్ శాఖ నుంచి ఆమెకు ఎస్ఎంఎస్ వచ్చింది. రిజిస్టర్డ్ పోస్టులో కవర్ డిస్‌పాచ్ అయిందని అందులో ఉంది. మూడు రోజులు చూసినా కవర్ రాలేదు. దీంతో ఆమె ఆన్‌లైన్‌లో వెళ్లి పోస్టల్ శాఖను సంప్రదించేందుకు నంబరు కోసం వెతికారు. అందులో కనిపించిన ఓ సైట్‌లో తన సమస్యను నమోదు చేశారు. ఈ నెల 3న ఓ నంబరు నుంచి కాల్ వచ్చింది. మీ చిరునామా సరిగా లేదని, మార్చాల్సి ఉందన్నాడు. అందుకే రిజిస్టర్డ్ పోస్టు ఆలస్యమవుతోందని నమ్మించాడు.

అపరాధన లేక.. తిప్పలు

ఏదైనా శాఖ, అంశానికి సంబంధించిన సమాచారం ఫిర్యాదుల కోసం అధికృత వెబ్‌సైట్, చరవాణి నంబరు తెలుసుకుని మాత్రమే ముందుకు వెళ్లడం శ్రేయస్కరం. లేకుంటే ఆన్‌లైన్‌లో కుప్పలు తెప్పలుగా ఉన్న నకిలీ సైట్లలోకి వెళ్లి వివరాలు, సమస్యను నమోదు చేస్తే అవి మోసగాళ్ల చేతికి చేరుతున్నాయి. వాటి ఆధారంగా తెలికగా మోసాలకు **పాల్పడుతున్నారు**

సమస్య పరిష్కారం కావాలంటే పోస్టల్ శాఖకు రూ.5 యూపీఐ ద్వారా చెల్లించాలని ఫోన్ చేసిన వ్యక్తి సూచించాడు. దీని కోసం ఓ లింక్ పంపిస్తున్నట్లు చెప్పి దానిని 15 సెకన్లలో ఓ నంబరుకు పంపించమని చెప్పాడు. ఆ వ్యక్తి పంపించిన లింక్‌ను చెప్పిన సమయంలోగా పంపించేందుకు 14 సార్లు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. చివరకు 15వ సారి పంపించగలిగింది. తర్వాత యూపీఐ ద్వారా రూ.5 చెల్లించింది. మరుసటి రోజే ఆమెకు పోస్టులో పాస్‌పోర్టు వచ్చింది. రూ.5 చెల్లించడం వల్లే వచ్చిందని ఆమె భావించారు.

సోమవారం ఎన్ఎఫ్ నుంచి ఆ మహిళకు కాల్ వచ్చింది. మీ బ్యాంకు ఖాతా నుంచి రూ.లక్ష బదిలీ అయ్యాయి. మీరే చేశారా? అని ప్రశ్నించారు. తాను చేయలేదని ఆమె నమాధానం ఇచ్చింది. తీరా బ్యాంకు స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే.. తన ఖాతా నుంచి రూ.లక్ష డెబిట్ అయినట్లు చూసి నిర్ఘాంతపోయింది. వెంటనే సైబర్ క్రైమ్ సహాయవాణి నంబరుకు ఫోన్ చేసి ఖాతాను బ్లాక్ చేసి పోలీసులను ఆశ్రయించింది.

ఉత్తరకాశీ సొరంగం కూలిపోయింది

సోమవారం ఉత్తరకాశీ జిల్లాలో బ్రహ్మఖల్-యమునోత్రి జాతీయ రహదారిపై సిల్క్యారా మరియు దండల్‌గావ్ మధ్య నిర్మాణంలో ఉన్న సొరంగంలో కొంత భాగం కుప్పకూలిన తర్వాత కొనసాగుతున్న రెస్క్యూ మరియు రిలీఫ్ ఆపరేషన్‌లను ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సమీక్షించారు.

ఉత్తరకాశిలో నిర్మాణంలో ఉన్న సొరంగం కూలిపోవడంతో చిక్కుకున్న మొత్తం 40 మంది కార్మికులు సురక్షితంగా ఉన్నారు మరియు వారితో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయబడింది, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి రెస్క్యూ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి సంఘటనా స్థలానికి చేరుకున్నట్లు అధికారులు సోమవారం తెలిపారు.

కార్మికుల కోసం తప్పించుకునే మార్గాన్ని సిద్ధం చేయడానికి రాత్రిపూట పనిచేసిన రక్షకులు వారికి ఆహారం మరియు నీటిని అందించారని సిల్క్యారా పోలీసు కంట్రోల్ రూమ్ తెలిపింది. దాదాపు 30 గంటలుగా కార్మికులు చిక్కుకుపోయారు.

బ్రహ్మఖల్-యమునోత్రి జాతీయ రహదారిపై సిల్క్యారా మరియు దండల్‌గావ్ మధ్య నిర్మిస్తున్న సొరంగంలో కొంత భాగం కుంగిపోయింది.

జిల్లా ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ జారీ చేసిన చిక్కుకున్న కార్మికుల జాబితా ప్రకారం, 15 మంది జార్ఖండ్, ఎనిమిది మంది ఉత్తరప్రదేశ్, ఐదుగురు బిహార్సి, నలుగురు బీహార్, ముగ్గురు పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్ మరియు అస్సాం నుండి ఇద్దరు మరియు హిమాచల్ ప్రదేశ్ నుండి ఒకరు ఉన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శిథిలాల మధ్య చిక్కుకున్న వారందరినీ సురక్షితంగా రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ధామి తెలిపారు.

చిక్కుకుపోయిన కార్మికులను సురక్షితంగా రక్షించడం మా ప్రాధాన్యత అని, రెస్క్యూ ఆపరేషన్ వేగవంతంగా జరుగుతోందని, చిక్కుకున్న కూలీల కుటుంబాలను త్వరలో ఆదుకుంటామని నేను హామీ ఇస్తున్నాను.

చిక్కుకున్న కూలీలను రక్షించేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.

ఆదివారం, ఉత్తరకాశీ జిల్లాలో బ్రహ్మఖల్-యమునోత్రి జాతీయ రహదారిపై సిల్క్యారా మరియు దండల్‌గావ్ మధ్య నిర్మాణంలో ఉన్న సొరంగంలో కొంత భాగం కూలిపోవడంతో రెస్క్యూ మరియు రిలీఫ్ ఆపరేషన్‌లు జరుగుతున్నాయి.

ఆదివారం, బ్రహ్మఖల్-యమునోత్రి జాతీయ రహదారిపై సిల్క్యారా మరియు దండల్‌గావ్ మధ్య నిర్మాణంలో ఉన్న సొరంగంలో కొంత భాగం కూలిపోయిన తర్వాత రెస్క్యూ మరియు రిలీఫ్ కార్యకలాపాలు జరుగుతున్నాయి.

ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రెస్క్యూ ఆపరేషన్‌లపై వివరణాత్మక సమాచారాన్ని తీసుకున్నారని మరియు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

అదే సమయంలో సొరంగం లోపల నిరంతరం పడిపోతున్న వదులుగా ఉన్న శిధిలాలను స్థిరీకరించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. నేషనల్ హైవేస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌డిసిఎల్) నిర్మిస్తున్న సొరంగంలో దాదాపు 30 మీటర్ల విస్తీర్ణం గుహలో చిక్కుకుంది.

NHIDCL డైరెక్టర్ అన్షు మనీష్ ఖల్కో మాట్లాడుతూ, రెస్క్యూ ప్రయత్నాలకు ఆటంకం కలిగించే వదులుగా ఉన్న శిధిలాలు షాట్‌క్రీట్‌ని ఉపయోగించి స్థిరీకరించబడుతున్నాయి - ఈ ప్రక్రియలో కాంక్రీటు చల్లడం జరుగుతుంది.

నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్), స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్ఎఫ్), ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) మరియు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఓ) సహా పలు ఏజెన్సీల సిబ్బంది ఆదివారం ఉదయం నుండి రెస్క్యూ ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. .

మిస్టర్ ఖల్కో మాట్లాడుతూ, "చిక్కుకున్న కార్మికులందరూ సురక్షితంగా ఉన్నారు. వారు వాకీ-టాకీలో అనేకసార్లు సంప్రదించారు మరియు వారికి తినడగినవి మరియు త్రాగునీరు సరఫరా చేయబడ్డాయి.

జిల్లా మేజిస్ట్రేట్ అభిషేక్ రుహెలా సోమవారం ఉదయం సొరంగం లోపలికి వెళ్లి సహాయక చర్యలను సమీక్షించారు మరియు కూలీలను రక్షించే వ్యూహాన్ని చర్చించారు.

మిస్టర్ ధామి పరిస్థితిని అంచనా వేయడానికి సిల్క్యారా చేరుకున్న గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండేతో కలిసి ఉన్నారు.

నీటి పైప్‌లైన్ ద్వారా వారికి సరిపడా ఆక్సిజన్ అందుబాటులోకి రావడంతో చిక్కుకున్న కూలీల భద్రతపై అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పోలవరం సమస్యలు కొలిక్కి వచ్చేనా?

అమరావతి, (విశాఖ సమాచారమ్): పోలవరం ప్రాజెక్టుపై మళ్లీ కేంద్రంలో కదలిక ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనేకసార్లు గడువు పెంచుకుంటూ వస్తున్న విషయం తెలిసిందే. కనీసం తొలిదశ నిర్మాణం 2024 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కేంద్ర జల సంఘం సమావేశాలకే పరిమితమవుతూ కాలం సాగదీస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, తొలి దశ పూర్తికి సవరించిన అంచనా వ్యయం ఖరారే అజెండాగా ఈనెల 20న దిల్లీలో కేంద్రం కీలక సమావేశం నిర్వహిస్తోంది. సీడబ్ల్యూసీ చైర్మన్ కుశ్వీందర్‌సింగ్ వోరా, జలశక్తి శాఖ సంహదారు శ్రీరాం వెదిరి, పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈవో శివనందన్‌కుమార్, సభ్య కార్యదర్శి రఘురాం తదితర ముఖ్య అధికారులంతా ఈ సమావేశానికి హాజరు కానుండగా, ఏపీ నుంచి రాష్ట్ర జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ సి.నారాయణ రెడ్డి, పోలవరం సీఈ సుధాకర్‌బాబు తదితరులు పాల్గొననున్నారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల సీపేజీకి అడ్డుకట్ట వేయడం, దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ స్థానంలో కొత్తది నిర్మించాలా ? పాతదానికే మరమ్మతు చేయాలా ? వంటి అంశాలపై చర్చించి నిర్ణయం



తీసుకోనున్నారు. గోదావరి ప్రవాహాన్ని స్పిల్‌వే వైపు మళ్లించి ప్రధాన డ్యామ్ నిర్మించుకునే ప్రాంతంలో ఎలాంటి వరద తాకిడి లేకుండా ఎగువ, దిగువన కాఫర్ డ్యామ్‌లను నిర్మించారు. దీనివల్ల గోదావరికి స్వలంగా వరదలు వచ్చినప్పుడు కూడా ప్రధాన డ్యామ్ ప్రాంతంలో నిర్మాణ పనులకు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. అయితే కాఫర్ డ్యామ్‌లను నిర్మించిన తర్వాత గోదావరికి వరద వచ్చినప్పటికీ ఈ డ్యామ్‌ల మధ్య కొంత సీపేజి మినహా పెద్దగా ఎలాంటి సమస్య ఉండకూడదు. అలాంటిది ఎగువ కాఫర్ డ్యామ్ సీపేజి అంచనాలకు మించి ఉంది. సుమారు 14 మీటర్ల నీరు నిల్వ ఉన్నప్పటికీ, ఎత్తిపొసుకోవడానికి అవకాశం ఉండగా, 19.72 మీటర్ల మేర నీటి నిల్వ ఉంది. దాదాపు 5 మీటర్ల నీటి నిల్వ అదనంగా ఉండడం డ్యామ్ భద్రతకు ప్రమాదంగా అధికారులు పేర్కొంటున్నారు.

దీనిపై ఏం చేయాలనే దానిపై ఈ సమావేశం నిర్ణయం తీసుకోనుంది. అలాగే ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల ఎత్తు వరకు నవరించిన అంచనాల ప్రకారం సీడబ్ల్యూసీ రూ.31,625.38 కోట్లుగా ఖరారు చేసింది. ఇందులో ఇప్పటికే రూ.16,119 కోట్ల పనులు పూర్తి కాగా, మిగిలిన పనులకు అవసరమైన నిధుల మంజూరుకు రాష్ట్ర జల వనరుల శాఖ నివేదిక పంపింది. తొలిదశ పూర్తి యిన తర్వాత రెండో దశలో 45.72 డ్యామ్ ఎత్తు పెంపునకు అవసరమైన నిర్మాణానికి మరో రూ.16 వేల కోట్లు అవసరం అవుతుంది. ప్రస్తుతానికి తొలిదశ నిర్మాణం పూర్తికి మాత్రమే పోలవరం ప్రాజెక్టు అథారిటీ కూడా పరిమితమైంది. ఇందుకు సంబంధించి డయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్‌ల సీపేజి, నిర్వాసితుల సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వానికి రావల్సిన రీయంబర్స్‌మెంట్ నిధుల అంశాలకు సంబంధించిన సమస్యలను రాష్ట్ర జల వనరుల శాఖ అధికారులు 20వ తేదీ సమావేశంలో ప్రస్తావించి పరిష్కారం చేసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాని కనుగుణంగా ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

30 మంది ఎంపీలు, రాష్ట్రానికి ఏం సాధించారు ?

అధికార పార్టీ వైకాపాకు పేరుకు 30 మందికి పైగా ఎంపీలున్నా (లోక్‌సభ, రాజ్యసభలో కలిపి).. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విషయంలో పార్లమెంటులో లోపల, బయట కేంద్రాన్ని నిలదీయరు సరికదా.. కనీసం గట్టిగా ప్రశ్నించరు. కేంద్రం పెట్టే బిల్లులకు బేషరతుగా మద్దతునిస్తూ ఆ ప్రభుత్వానికి మిత్రపక్షం కంటే ఎక్కువగా వైకాపా వ్యవహరిస్తోంది. లోక్‌సభలో వైకాపాపక్ష నేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తనకున్న అధికారాన్ని కానీ, వైకాపా పార్లమెంటరీ పార్టీనేత విజయసాయిరెడ్డి తన పరపతిని కానీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాడకపోవడానికి కారణాలేంటి?

విశాఖలో పాగా వేసేందుకు రాజకీయాలే తప్ప అక్కడ అభివృద్ధి వైకాపా ప్రభుత్వానికి పట్టడం లేదు. విజయసాయిరెడ్డి గతేడాది వరకూ విశాఖ కేంద్రంగా రాజకీయాలు చేశారు. కానీ, అక్కడ రైల్వేజోన్, విశాఖ మెట్రో వంటి పనులకు కేంద్రాన్ని ఒప్పించలేక పోయారు. పార్లమెంటు సమావేశాల సమయంలో అవకాశం దొరికినప్పుడల్లా సాయిరెడ్డి ప్రధానిని కలిసి ఫొటోలు దిగుతుంటారు. ప్రధాని వద్ద ఇంత చొరవ ఉన్న సాయిరెడ్డి రైల్వేజోన్ విషయంలో తన పరపతిని ఎందుకు వాడరు?

జాతీయ రహదారులేవీ?

ఉత్తరప్రదేశ్‌లో పదుల సంఖ్యలో జాతీయ రహదారులను చేపడుతుంటే రాష్ట్రంలో ఒక్క పూర్తిస్థాయి హైవేనూ మన ఎంపీలు సాధించలేకపోయారు. అనంతపురం-అమరావతి మధ్య 384 కి.మీ. మేర ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ ఆమోదం తెలిపి ఎన్‌హెచ్-544ఎఫ్ నంబరును కేటాయించింది. దాన్ని రాష్ట్రప్రభుత్వం పక్కన పెట్టేసింది. దాని స్థానంలో 'బెంగళూరు విజయవాడ యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే'ను ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులోని సత్యసాయి జిల్లా కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలోని కోడూరు నుంచి మొదలై పులివెందుల నియోజకవర్గం మీదుగా ప్రకాశం జిల్లా మేదరమెట్ల వరకు తెచ్చి అక్కడ ఎన్‌హెచ్-16కి కలిపేలా మరో

రహదారిని వైకాపా ప్రభుత్వం ప్రతిపాదించింది.

విశాఖ ఉక్కును కాపాడలేరు

విశాఖ స్టీల్‌ను ప్రైవేటుపరం చేస్తామని కేంద్రం చెప్పినా వైకాపా ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించిన పాపాన పోలేదు. ఈ ఫ్యాక్టరీ కార్మికులు వెయ్యి రోజులకు పైగా పోరాడుతున్నా ఎంపీలు వెళ్లి వారికి మద్దతు తెలపలేదు.

మెట్రో మాటలకేనా..

2020-2024 మధ్య మెట్రోను పూర్తి చేయాలని వైకాపా ప్రభుత్వం కొలువుదీరిన కొత్తలో నిర్దేశించుకున్నా.. ఇప్పటివరకూ శంకుస్థాపన కూడా చేయలేదు. ఈ నాలుగేళ్లలో విశాఖ మెట్రో ఒక్కటంటే ఒక్క అడుగూ ముందుకు పడలేదు.నైళ్లు రావా?

రాజధాని అమరావతి మీదుగా ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు డబుల్ లైన్, అమరావతి-పెదకూరపాడు, సత్తెనపల్లి-నరసరావుపేట మధ్య కొత్తగా సింగిల్ లైను కలిపి 106 కి.మీ. మేర రూ.2,679 కోట్ల ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధమైనా ఇప్పటికీ సాధింపలేకపోయారు. కడప-బెంగళూరు మధ్య 268 కి.మీ. ప్రాజెక్టు రూ.2,849 కోట్లతో మంజూరైనా పనులు సాగడం లేదు. నడికుడి-శ్రీకాళహస్తి మధ్య రూ.2,700 కోట్లతో 309 కి.మీ. లైనేదీ అదే గతి. రూ.2,125 కోట్లతో 57 కి.మీ. మేర ప్రతిపాదించిన కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ పనులకూ దిక్కు లేదు. రాయదుర్గం-తుముకూరు లైన్‌లో మన రాష్ట్ర పరిధిలో మిగిలిపోయిన కేవలం 30 కి.మీ. పనులనూ పూర్తి చేయించలేదు.

రేణిగుంటకు అంతర్జాతీయ విమానమెప్పటికో..

తిరుపతి, గన్నవరం విమానాశ్రయాలు అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి అనే హామీ అరణ్యరోదనగానే మిగిలింది. రేణిగుంటలో రన్‌వేను పొడిగించారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ఇక్కడి నుంచి అంతర్జాతీయ విమానాలను నడిపే ప్రయత్నాన్ని వైకాపా ప్రభుత్వం కానీ, ఆ పార్టీ ఎంపీలు కానీ సీరియస్‌గా చేయడం లేదు.

గన్నవరం విమానాశ్రయానికి కేంద్రం 2017లో అంతర్జాతీయ హోదాను ప్రకటించింది. ఇంటర్నేషనల్ టెర్మినల్ భవన నిర్మాణాన్ని రూ.438 కోట్లతో చేపట్టారు. 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండంతస్తుల్లో నిర్మిస్తున్న ఈ టెర్మినల్‌లో 24 చెక్ ఇన్ కౌంటర్లు, 14 ఇమ్మిగ్రేషన్, ఆరు ఏరో బ్రిడ్జిలు, 4 కన్వేయర్ కౌంటర్లు, బ్యాగేజ్ కన్వేయర్లు, అంతర్జాతీయ స్థాయి బ్యాగేజ్ హ్యాండ్లింగ్ వ్యవస్థ వంటివి ఉండనున్నాయి. ఒకేసారి 400 మంది విదేశీ, 800 మంది దేశీ ప్రయాణికులు రాకపోకలు సాగించొచ్చు. ఈ టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకొస్తేనే.. విదేశీ విమానయాన సంస్థలు ఇటువైపు దృష్టి సారిస్తాయి. గతేడాది డిసెంబరుకే ఇవి పూర్తి కావాలి. ఇప్పటికీ 60% కూడా పూర్తికాలేదు.

విద్యా సంస్థల కోసమూ అడగరా..?

విభజనచట్టం హామీల మేరకు రాష్ట్రానికి రావాల్సిన విద్యాసంస్థలను మన ఎంపీలు సాధించలేకపోయారు. వైకాపా హయాంలో పూర్తిగా అందుబాటులోకొచ్చిన సంస్థలేవీ లేవు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఏర్పాటు చేసిన డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయానికి ఎనిమిదేళ్లవుతున్నా ఇప్పటికీ నగర శివారులో అద్దె భవనంలోనే కొనసాగుతోంది.

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని గుంటూరులో ఏర్పాటు చేసేందుకు కేంద్రం రూ.100 కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులతో గుంటూరు పక్కన లాంలో 9 అంతస్తులతో పరిపాలనా భవన నిర్మాణం చేపట్టారు. గత డెడేహ హయాంలో రెండంతస్తులు పూర్తయ్యాయి. తర్వాత ఈ నాలుగేళ్లుగా పురోగతి లేదు.

అనంతపురం జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని 2018-19 నుంచి అనంతపురం జేఎన్‌టీయూకు చెందిన భవనాల్లో నిర్వహిస్తున్నారు. తెడేహ హయాంలో ఈ విశ్వవిద్యాలయం కోసం బుక్కరాయసముద్రం మండలంలోని జంతలూరులో 490 ఎకరాలను కేటాయించారు. తర్వాత వైకాపా ప్రభుత్వం నిర్మాణ పనులను చేపట్టలేదు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాల భవనాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు.

తిరుపతిలో రూ. 1,491 కోట్ల అంచనా విలువతో ఏర్పాటైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. పరిపాలన, ప్రయోగశాలలు తిరుపతిలోని అద్దె భవనంలో.. తరగతులు, కొన్ని ప్రయోగశాలలు తిరుపతికి 25 కి.మీ. దూరంలో ఏర్పాటవుతున్న ఐసర్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్నారు.

నిర్వసంలో గిరిజన విద్యాలయం

ఉమ్మడి విజయనగరం జిల్లాలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి కొత్తవలస మండలం రెల్లిలో గత ప్రభుత్వం స్థలసేకరణ పూర్తిచేసి ప్రహరీ నిర్మించింది. వైకాపా ప్రభుత్వం దాన్ని సాలూరు నియోజకవర్గ పరిధిలోకి మార్చింది. గతేడాది చినమాదపల్లి, మర్రివలస గ్రామాల్లో 561 ఎకరాల భూమిని కేటాయించింది. వైకాపా అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల తర్వాత ఈ విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేశారు! ఇప్పటికీ పనులు మొదలవలేదు.

కార్తీక మాసం వేళ ఆలయాలకు భక్తుల రద్దీ

శ్రీశైలం ఆలయం : కార్తీక మాసం వేళ ... పుణ్యక్షేత్రాలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మంగళవారం నుండి మాసోత్సవాలు ప్రారంభకానున్నాయి. ఈ ఉత్సవాలు డిసెంబర్ 12 వరకు కొనసాగనున్నాయి. రద్దీ రోజుల్లో శ్రీ మల్లికార్జున స్వామికి భక్తులు నిర్వహించే గర్భాలయ, సామూహిక అభిషేకాలను రద్దు చేసినట్లు దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు తెలిపారు. శని, ఆది, సోమవారాలతో పాటు సెలవు రోజుల్లో స్పర్శ దర్శనాలను రద్దు చేసినట్లు చెప్పారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు నాలుగు విడతలుగా స్పర్శ దర్శనాలు ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. దీనికి సంబంధించిన టికెట్లను ఆన్‌లైన్ ద్వారా పొందాలని సూచించారు. భక్తుల రద్దీ ఉండనున్న నేపథ్యంలో ... అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

ఈనెల 14వ తేదీ నుంచి డిసెంబరు 12వ తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. సెలవు రోజులు, పండగ రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకొని భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం, దర్శనాలు కూడా వెంటనే కల్పించేందుకు దేవస్థానం అధికారులు కొన్ని చర్యలు చేపట్టారు.

కార్తీక మాసంలో గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక

నేటి నుండి శ్రీశైలం మాసోత్సవాలు

ఆర్జిత అభిషేకాలు, వృద్ధ మల్లికార్జునస్వామి ఆర్జిత అభిషేకాలను పూర్తిగా రద్దు చేస్తున్నారు. శని, ఆదివారం, సోమవారాల్లో మల్లికార్జునస్వామిది అలంకార దర్శనమే ఉండనుంది. స్పర్శ దర్శనం టికెట్లను దేవస్థానం మొబైల్ యాప్ ద్వారా తీసుకోవాల్సి ఉంటుంది. ఆర్జిత రుద్రహోమం, చండీహోమాలను రోజుకు రెండు విడతలుగా నిర్వహించనున్నారు.

శ్రీశైలం వచ్చే భక్తులకు కార్తీకమాసంలో ఎలాంటి ఆసౌకర్యాలు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించనున్నారు. కార్తీక దీపారాధన భక్తులకు ఆలయ ఉత్తర మాడ వీధిలో భక్తులు దీపాలు వెలిగించుకోవాలని అధికారులు సూచించారు. 27వ తేదీన కార్తీక పౌర్ణమి కావడం.. 26న పౌర్ణమి ఘడియలు రావడంతో కృష్ణమ్మకు పుణ్య నదిహారతి, సారె సమర్పణతోపాటు జ్వాలతోరణం నిర్వహించాలని నిర్ణయించారు.

ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ కుమారుడు, ఆయన (సీఎం) బంధువులు, ఆయనకు సన్నిహితులైన అధికారులు ఐదేళ్లలో ఛత్తీస్‌గఢ్‌ను దోచుకుని నాశనం చేశారని ఆరోపించారు.

కాంగ్రెస్‌కు చెందిన ఏ అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు కూడా స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయమని ప్రజలను విజ్ఞప్తి చేయలేదని మోడీ సవాలు చేయవచ్చు.

ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గాను 20 స్థానాలకు నవంబర్ 7న పోలింగ్ జరగగా.. మిగిలిన 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది.

ఛత్తీస్‌గఢ్‌లో తొలి దశ ఓటింగ్‌లో కాంగ్రెస్ 'అబద్ధాల బెలూన్'ను ఛేదించారని, ఇప్పుడు ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలని ప్రజలు నిర్ణయించుకున్నారని మోడీ అన్నారు.

బీజేపీ నేతృత్వంలోని కేంద్రం గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించిందన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పథకానికి విఘాతం కలిగించిందని అన్నారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణం)

మొదటి రోజు పారాయణము

శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన శ్లో॥ వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా మువక్రమే ।
యంనత్వా కృతకృత్యాస్స్యుస్తంనమామి గజాననమ్ ॥

శౌనకాదులకు సూతుడు కార్తీక పురాణమును చెప్పుట:

పూర్వం నైమిశారణ్యమునకు సూతమహర్షి రాగా ఆయనను శౌనకాది మునులు సత్కరించి, సంకుష్టుని చేసి, కైవల్యదాయకము అయిన కార్తీకమాస మహాత్మ్యమును వినిపించి మమ్ములను ధన్యులను చేయుమని కోరారు. వారి కోరికను మన్నించిన వ్యాసశిష్యుడైన సూతర్షి - "శౌనకాదులారా! మా గురువుగారైన భగవాన్ వేదవ్యాస మహర్షులవారు ఈ కార్తీక మహాత్మ్యాన్ని - అష్టాదశ పురాణములలోని స్కాంద, పద్మ పురాణములు రెండింటా కూడా పక్కాంచి వున్నారు. ఋషి రాజైన శ్రీ వశిష్టుల వారిచే, రాజర్షియైనజనకునకు స్కాంద పురాణములోనూ, హేలావిలాస బాలామణియైన సత్యభామకు, లీలామానుష విగ్రహుడైన శ్రీకృష్ణపరమాత్మచే పద్మ పురాణములోనూ ఈ కార్తీక మహాత్మ్యము సవిస్తరముగా చెప్పబడినది. మన అదృష్టము వలన నేటి నుంచి కార్తీక మాసము ప్రారంభము. కావున - ప్రతి రోజూ నిత్య పారాయణగా - ఈ మానమంతా కార్తీక పురాణ శ్రవణమును చేసికొందాము. ముందుగా స్కాందపురాణములోని వశిష్ట ప్రోక్తమైన కార్తీక మహాత్మ్యాన్ని వినిపిస్తాను - వినండి' అంటూ చెప్పసాగాడు.

జనకుడు వశిష్టుని కార్తీక వ్రత ధర్మములడుగుట:

పూర్వమొకసారి సిద్ధాశ్రమములో జరుగుతున్న యాగానికవసరమైన ద్రవ్యార్థికై వశిష్ఠ మహర్షి జనకమహారాజు ఇంటికి వెళ్లాడు. జనకునిచే యుక్త మర్యాదలు అందుకుని తను వచ్చిన విషయాన్ని ప్రస్తావించాడు. అందుకు జనకుడు ఆనందముగా అంగీకరించి - "హే బ్రహ్మర్షి! మీ యాగాని కెంత ద్రవ్యం కావాలన్నా నిరభ్యంతరంగా ఇస్తాను. కాని సర్వపాపహరమైన ధర్మసూక్ష్మాన్ని నాకు తెలియజేయండి. సంవత్సరములోని సర్వమాసముల కంటెను కార్తీకమాసం అత్యంత మహిమాన్వితమైనదనీ, తద్వ్రతాచరణము సమస్తధర్మాల కన్నా శ్రేష్ఠతరమైనదనీ చెబుతూ వుంటారు గదా! ఆ నెలకు అంతటి ప్రాముఖ్యమెలా కలిగింది? ఆ వ్రతము ఉత్కృష్ట ధర్మమే విధంగా అయింది' అని అడుగగా - మునిజన వశిష్ఠుడైన వశిష్ఠుడు, జ్ఞాన హాసమును చేస్తూ, ఇలా ప్రవచినాడు.

వశిష్ఠ ప్రవచనము

జనక మహారాజా! పూర్వజన్మలలో ఎంతో పుణ్యం చేసుకుంటేనేగాని, సత్యశుద్ధి కలుగదు. ఆ సత్యశుద్ధి కలిగిన నీ వంటి వారికి మాత్రమే ఇటువంటి పుణ్యప్రదమైనదీ, వినినంత మాత్రం చేతనే అన్ని పాపాలనూ అణచి వేసేదీ అయిన - కార్తీక మహాత్మ్యమును వినాలనే కోరిక కలుగుతుంది. విశ్వత్రేయాన్ని దృష్టిలో వుంచుకుని నీవడిగిన సంగతులను చెబుతాను, విను. ఓ విదేహ! కార్తీకమాసములో సూర్యుడు తులా సంక్రమణముతో వుండగా - సూర్యదయతతో ఆచరించే స్నాన, దాన, జప, పూజాదులు విశేష ఫలితాలు ఇస్తాయని తెలుసుకో, ఈ కార్తీక వ్రతాన్ని తులాసంక్రమణాదిగా గాని, శుద్ధ పాడ్యమి నుంచి గాని ప్రారంభించాలి. ముందుగా -

శ్లో॥ "సర్వపాప హరం పుణ్యం వ్రతం కార్తీక సంభవం
నిర్విఘ్నం కురుమే దేవ దామోదర నమోస్తుతే ॥

ఓ దామోదరా! నా ఈ వ్రతమును నిర్విఘ్నముగా పూర్తి చేయుమ అని నమస్కార పూర్వకముగా సంకల్పించుకొని, కార్తీక స్నానమాచరించాలి. కార్తీకమందలి సూర్యోదయ వేళ కావేరీ నదిలో స్నానం చేసిన వారి పుణ్యం చెప్పనలవి కాదు. సూర్యుడు తులారాశిని

ప్రవేశించగానే గంగానది ద్రవరూపం ధరించి సమస్త నదీజలాల యందునా చేరుతుంది. వాపీకూప తటాకాది సమస్త సజ్జలాశయాలలోనూ కూడా విష్ణువు వ్యాపించి వుంటాడు.

బ్రాహ్మణుడయిన వాడు కార్తీక మాసములో నదికి వెళ్ళి హరి ధ్యానయుతుడై, కాళ్లు-చేతులూ కడుగుకొని, ఆచమించి, శుద్ధాత్ముడై మంత్ర

యుక్తముగా భైరవాజ్ఞను తీసుకుని మొలలోతు నీటిలో నిలబడి స్నానము చేయాలి.

పిదప దేవతలకు, ఋషులకు పితరులకు తర్పణాలను వదలాలి. అనంతరం అఘమర్షణ మంత్రజపంతో, బొటనవ్రేలి కొనతో నీటిని కెలికి, మూడు దోసిళ్ల నీళ్లను గట్టుమీకు జిమ్మి, తీరము చేయాలి. చేరగానే కట్టుబట్ట కొనలను పిండాలి. దీనినే యక్ష తర్పణమంటారు. అనంతరం ఒళ్లు తుడుచుకుని, పొడి-మడి-తెల్లనియైన వస్త్రాలను ధరించి హరిస్మరణ చేయాలి.

గోపీచందనంతో 12 ఊర్ధ్వపుండ్రాలను ధరించి, సంధ్యావందన గాయత్రీ జపాలను ఆచరించాలి. ఆ తరువాత - బొపానము చేసి, బ్రహ్మయజ్ఞ మాచరించి, తన తోటలో నుంచి చక్కటి పుష్పాలను తెచ్చి శంఖ చక్రధారియైన విష్ణువును - సాలగ్రామ మందు నుంచి సభక్తిగా షోడశోపచారాల తోనూ పూజించాలి. అటు పిమ్మట కార్తీక పురాణ పఠనమును గాని, శ్రవణమును గాని ఆచరించినవాడై. స్వగృహాన్ని చేరి, దేవతార్చన, వైశ్వ దేవాదులను చేసి, భోజనమును చేసి, అచమించి పునః పురాణ కాలక్షేపమును చేయాలి.

సాయంకాలము కాగానే ఇతర వ్యాపారాల నన్నిటినీ విరమించుకుని - శివాలయములోగాని, విష్ణ్వాలయములోగాని యథాశక్తి దీపాలను పెట్టి అక్కడి స్వామిని ఆరాధించి, భక్ష్యభోజ్యాదులను నివేదించి శుద్ధ వాక్కులతో హరిని స్తుతించి నమస్కరించుకోవాలి.

ఈ కార్తీక మాసము పొడుగునా ఈ విధంగా వ్రతాన్ని చేసిన వారు పునరావృత్తి రహితమైన వైకుంఠాన్ని పొందుతున్నారు. ప్రస్తుత పూర్వ జన్మాత్మితాలైన పాపాలన్నీ కూడా కార్తీక వ్రతం వలన హరించుకుపోతాయి.

వర్ణాశ్రమ లింగవయోభేద రహితముగా ఈ వ్రతాన్ని ఎవరాచరించినా సరే వాళ్లు మోక్షార్హులు కావడం నిస్సంశయము. జనకరాజా! తనకు తానుగా ఈ వ్రతాన్ని ఆచరించలేక పోయినా - ఇతరులు చేస్తుండగా చూసి, అసూయారహితుడై ఆనందించే వానికి - ఆ రోజు చేసిన పాపాలన్నీ విష్ణుకృపాగ్నిలో ఆహుతి అయిపోతాయి.

ద్వితీయాధ్యాయము

కార్తీక సోమవార వ్రతము

వశిష్ఠ ఉవాచ: హే జనక మహారాజా! వినినంత మాత్రము చేతనే మనోవాక్కాయములు ద్వారా చేయబడిన సర్వపాపాలనూ హరింపచేసే కార్తీక మహాత్మ్యాన్ని శ్రద్ధగా విను సుమా! అందునా, ఈ నెలలో శివప్రీతిగా సోమవార వ్రతము ఆచరించేవాడు తప్పనిసరిగా కైలాసాన్ని చేరుకుంటాడు. కార్తీకమాసంలో వచ్చే ఏ సోమవారము నాడయినా సరే - స్నాన, జపాదులను ఆచరించిన వాడు వెయ్య అశ్వమేధాల ఫలాన్ని పొందుతాడు. ఈ సోమవార వ్రతవిధి ఆరురకాలుగా ఉంది. 1.ఉపవాసము 2. ఏకభక్తము 3. నక్తము 4. అయాచితము 5.స్నానము 6.తిలదానము

1.ఉపవాసము: శక్తిగలవారు కార్తీక సోమవారం నాడు పగలంతా అభోజనము (ఉపవాసము)తో గడిపి, సాయంకాలమున శివాభిషేకం చేసి, నక్షత్ర దర్శనానంతరమున తులసితీర్థము మాత్రమే సేవించాలి.

2. ఏకభక్తము: సాధ్యం కాని వాళ్లు ఉదయం స్నాన దాన జపాలను యథావిధిగా చేసికొని - మధ్యాహ్నమున భోజనము చేసి,

రాత్రి భోజనానికి బదులు నైవ తీర్థమో తులసీ తీర్థమో మాత్రమే తీసుకోవాలి.

3.నక్తము: పగలంతా ఉపవసించి, రాత్రి నక్షత్ర దర్శనం తరువాత భోజనమునకు గాని, ఉపాహారమును గాని స్వీకరించాలి.

4. అయాచితము: భోజనానికైతే తాము ప్రయత్నించకుండా ఎవరైనా - వారికి వారుగా పిలిచి పెడితే మాత్రమే భోజనం చేయడం 'అయాచితము'

5.స్నానము: పై వాటికి వేటికీ శక్తి లేని వాళ్లు సమంత్రక స్నాన జపాదులు చేసినప్పటికిన్నీ చాలును.

6. తిలదానము: మంత్ర జపవిధులు కూడా తెలియని వాళ్ళు కార్తీక సోమవారము నాడు నువ్వులను దానము చేసినా సరిపోతుంది.

పై 'ఆరు' పద్ధతులలో దేనిని ఆచరించినా కార్తీక సోమవార వ్రతము చేసినట్లే అవుతుంది. కానీ, తెలుసుండి కూడా ఏ ఒక్కదానిని ఆచరించని వాళ్లు ఎనిమిది యుగాల పాటు కుంభీపాక రౌరవాది నరకాల్ని పొందుతారని అర్థవాక్యము. ఈ వ్రతాచరణము వలన అనాథలూ, స్త్రీలు కూడా విష్ణు సాయుజ్యమును పొందుతారు. కార్తీక మాసములో వచ్చే ప్రతి సోమవారము నాడూ కూడా పగలు ఉపవసించి,

రాత్రి నక్షత్ర దర్శనానంతరము మాత్రమే భోజనము చేస్తూ - ఆ రోజంతా భగవద్ధ్యానములో గడిపే వాళ్లు తప్పనిసరిగా శివసాయుజ్యాన్ని పొందుతారు. సోమవార వ్రతాన్ని చేసే వాళ్లు నమక చమక సహితంగా శివాభిషేకమును చేయుట ప్రధానమని తెలిసికోవాలి. ఈ సోమవార వ్రతఫలాన్ని వివరించే ఒక ఇతిహాసాన్ని చెబుతాను విను.

నిష్ఠురి కథ

పూర్వం ఒకానొక బ్రాహ్మణునికి 'నిష్ఠురి' అనే కూతురుండేది. పుష్టిగానూ, అందంగానూ, అత్యంత విలాసంగానూ వుండే ఈమెకు గుణాలు మాత్రం శిష్ఠమైనవి అబ్బలేదు. దుష్టగుణ భూయిష్ఠమై, గయ్యాళిగానూ, కాముకురాలుగానూ చరించే ఈ 'నిష్ఠురి'ని అమె గుణాల రీత్యా 'కర్కశ' అని కూడా పిలుస్తూ వుండేవారు. బాధ్యత ప్రకారం తండ్రి ఆ కర్కశను సౌరాష్ట్ర బ్రాహ్మణుడయిన మిత్రశర్మ అనేవానికిచ్చి, తన చేతులు దులిపేసుకున్నాడు. ఆ మిత్రశర్మ చదువుకున్నవాడు, సద్గుణవంతుడు, సదాచార పరుడూ, సరసుడూ మాత్రమేకాక సహృదయుడు కూడా కావడం వలన - కర్కశ ఆడినది పాటగా, పాడినది పాటగా కొనసాగబొచ్చింది. పైగా ఆమె ప్రతి రోజూ తన భర్తను తిడుతూ, కొడుతూ వుండేది. అయినప్పటికీ కూడా మనసుకు నచ్చినది కావడం వలన మోజు చంపుకోలేక, భార్యను పరత్యజించడం తన వంశానికి పరువు తక్కువనే ఆలోచన వలన - మిత్రశర్మ, కర్కశ పెట్టే కఠిన హింసలనన్నిటినీ భరిస్తూనే వుండేవాడు గాని, ఏనాడు ఆమెను శిక్షించలేదు. ఆమె ఎందరో పరపురుషులతో అక్రమ సంబంధమును పెట్టుకుని, భర్తను, అత్తమామలను మరింత నిర్లక్ష్యంగా చూసేది. అయినా భర్త సహించాడు. ఒకానొకనాడు ఆమె యొక్క ఇటులలో ఒకడు ఆమెను పొందుతూ 'ఏ మొగుడు బ్రతికి వుండటం వల్లనే మనం తరచూ కలుసుకోలేకపోతున్నాం ' అని రెచ్చగొట్టగలే - కర్కశ ఆ రాత్రికి రాత్రే నిద్రాముద్రితుడై వున్న భర్త శిరస్సును ఒక పెద్ద బండరాతితో మోది చంపివేసి, ఆ శవాన్ని తానే మోసుకుని పోయి ఒక పాడుబడిన నూతిలోనికి విసిరి వేసింది. ఇదంతా గమనించినప్పటికీ కూడా ఆమె ఇటుల బలం ఎక్కువ కావడం చేత, అత్తమామలు ఆమెనేమీ అనలేక, తామే ఇల్లు వదిలి పారిపోయారు.

అంతటితో మరింత స్వతంత్రించిన కర్కశ కన్నుమిన్నుగానని కామావేశంతో అనేక మంది పురుషులతో సంపర్కము పెట్టుకొని - ఎందరో సంసార స్త్రీలను కూడా తన మాటలతో భ్రమింపజేసి తన ఎటులకు తార్చి, తద్వారా సొమ్ము చేసుకునేది. కాలం గడిచింది. దాని బలం తగ్గింది. యవ్వనం తొలగింది. శరీరంలోని రక్తం పలచబడటంతో 'కర్కశ' జబ్బు పడింది. అసంఖ్యాక పురుషోత్తములతో సాగించిన శృంగార క్రీడల పుణ్యమా అని, అనూహ్యమైన వ్యాధులు సోకాయి. పూలగుత్తిలాంటి మేను పుళుగుపడిపోయినది. జిగిబిగీ తగ్గిన కర్కశ వడ్డకు పిటుల రాకపోకలు తగ్గిపోయాయి. ఆమె సంపాదన పడిపోయింది. అందరికందరూ ఆమెను అసహ్యించుకోసాగారు. తుదకు అక్రమపతులకే గాని సుతులకు నోచుకోని ఆ నిష్ఠురి, తినడానికి లేంది, ఉండేందుకింత ఇల్లూ, వంటినిండా కప్పుకునేందుకు వస్త్రము కూడా కరువైనదై. సుఖప్రణాలతో సడివీధినపడి మరణించింది. కర్కశ శవాన్ని కాటికి మోసుకుపోయే దిక్కుకూడా లేకపోయింది. యమదూతలు ఆ జీవిని పాశబద్దను చేసి, నరకానికి తీసుకు వెళ్లారు. యముడామెకు దుర్భరమైన శిక్షలను విధించాడు.

భర్తృద్రోహి భయంకర నరకం:

భర్తను విస్మరించి పరపురుషులను ఆలింగనము చేసుకున్న పాపానికి - ఆమె చేత మందుతున్న ఇనుపస్తంభాన్ని కౌగిలింపచేశాడు. భర్త తలను బలు కొట్టినందుకు - ముండ్ల గదలతో ఆమె తల చిట్లేటట్టు మోదించాడు. భర్తను దూషించినందుకు కొట్టినందుకు, తన్నినందుకు, దాని పాదాలను పట్టుకుని, కఠినశిలలపై వేసి బాదించాడు. సీసమును గాని చెవులలో పోయించాడు. కుంభీపాక నరకానికి పంపాడు. ఆమె పాపాలకు గాను ఆమె ముందరి పది తరాలవారూ, తదుపరి పది తరాలవారూ - ఆమెతో కలిసి మొత్తం 21 తరాల వాళ్లూ కుంభీపాకములో కుమిలిపోసాగారు. నరకాను భవము తర్వాత ఆమె పది హేనుసార్లు భూమిపై కుక్కగా జన్మించినది. పది హేనవ పర్యాయమున కళింగ దేశములో కుక్కగా పుట్టి, ఒకానొక బ్రాహ్మణ గృహములో వుంటూ వుండేది.

సోమవార వ్రతఫలమునే కుక్క కైలాసమందుట:

ఇలా వుండగా, ఒక కార్తీక సోమవారము నాడా బ్రాహ్మణుడు పగలు ఉపవాసముండి, శివాభిషేకాదులను నిర్వర్తించి, నక్షత్ర దర్శనానంతరము, నక్ష స్వీకారానికి సిద్ధపడి, ఇంటి బయలులో బలిని విడిచి పెట్టాడు. ఆనాడంతా ఆహారము దొరకక పస్తుపడి వున్న కుక్క ప్రదోష దినాన ఆ బలి అన్నాన్ని భుజించినది. బలి భోజనము వలన దానికి పూర్వస్మృతి కలిగి - "ఓ విప్రుడా! రక్షింపు'మని కుయ్యి పెట్టినది. దాని అరుపులు విని వచ్చిన విప్రుడు - కుక్క మాటలాడటాన్ని గమనించి విస్తుపోతూనే - "ఏమి తప్పు చేశావు? నిన్ను నేనెలా రక్షించగలను?" అని అడిగాడు.

అందుకా కుక్క 'ఓ బ్రాహ్మణుడా! పూర్వజన్మలో నేనొక విప్ర వనితను. కామముతో కండ్లు మూసుకు పోయి, జారత్వానికి ఒడిగట్టి, భర్తృహత్యకూ, వర్ణసంకరానికి కారకురాలినైన పతితను. ఆయా పాపాలకు అనుగుణంగా అనేక కాలం నరకంలో చిత్రహింసలనుభవించి ఈ భూమి పై ఇప్పటికి 14 సార్లు కుక్కగా పుట్టాను. ఇది 15వ సారి. అటువంటిది - ఇప్పుడు నాకు హఠాత్తుగా ఈ పురాణకథలందుకు గుర్తుకు వచ్చాయో అర్థము కావడం లేదు. దయచేసి వివరదరుచుమని కోరినది.

బ్రాహ్మణుడు సర్వాన్నీ జ్ఞాన దృష్టి చేత తెలుసుకుని 'శునకమా! ఈ కార్తీక సోమవారము నాడు ప్రదోషవేళ వరకు పస్తుపడి వుండి - నాచే విడువబడిన బలిభక్షణమును చేయుట వలననే నీకీ పూర్వజన్మ జ్ఞానము కలిగిన 'దని చెప్పాడు. అప్పె నా జాగిలము 'కరుబామయుడైన ఓ బ్రాహ్మణుడా! నాకు మోక్షమెలా సిద్ధించున్' అనతీయుమని కోరిన మీదట, దయాళువైన ఆ భూసురుడు తాను చేసిన అనేకానేక కార్తీక సోమవార వ్రతాలలో - ఒక సోమవారం నాటి వ్రతఫలాన్ని ఆ కుక్కకి ధారపోయగా, ఆ క్షణమే ఆ కుక్క తన శునక దేహాన్ని పరిత్యజించి - దివ్య స్త్రీ శరీరిణియై - ప్రకాశమానహార వస్త్ర విభూషి తయై, పేతృదేవతా సమన్వితయై కైలాసమునకు చేరినది కాబట్టి ఓ జనక మహారాజా! నిస్సంశయ నిశ్రేయసదాయియైన ఈ కార్తీక సోమవార వ్రతాన్ని నీవు తప్పనిసరిగా ఆచరించు' అంటూ వశిష్ఠుడు చెప్పడం ఆపాడు.

ద్వితీయోధ్యాయ సమాప్త:

మొదటి రోజు పారాయణము సమాప్తము

ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో .....!? అవసరం

(రాజకీయ పార్టీల చరిత్ర)

సెల్:8522825622 సూరల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

ఇలా తెలుగుదేశం పార్టీ 1995లో రెండవసారి చీలి మూడు ముక్కలైంది. ఎన్.టి.ఆర్.తనయుడు హరికృష్ణ ఆధ్వర్యంలో అన్న తెలుగు దేశంగాను. రెండవ భార్య లక్ష్మీ పార్వతి ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్. తెలుగుదేశంగాను ఏర్పడ్డాయి.

ఎన్తి ముక్కలైనా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశమే నిలబడింది.

1995 సెప్టెంబర్ 1వ తేదీన నారా చంద్రబాబునాయుడు పార్టీ అధ్యక్ష పీఠం అధిరోహించారు. తెలుగుదేశంలో మొదటిసారి 1983లోనే నాదెండ్ల భాస్కరరావు ద్వారా తిరుగుబాటు జరిగినా అది ఫలించలేదు. కానీ 1995వ సం.లో జరిగిన తిరుగుబాటు ఎన్.టి.ఆర్. కుటుంబసభ్యుడైన నారా చంద్రబాబు నాయుడు వల్ల జరగటంతో విజయవంతమయ్యింది.

ఏది ఏమైనా ఎన్.టి.రామారావు ఆంధ్రప్రదేశ్‌లో 1982వ సం..లో తెలుగుదేశం పార్టీ పెట్టడంతో అప్పుడే 1980 సం.లో భారతీయ జన సంఘ్ తిరిగి భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించి వేళ్ళూనుకునే దశలోనే పెద్ద శరాఘాతంతో చతికిలబడిపోయింది. జాతీయ పార్టీగా దేశవ్యాప్తంగా బి.జె.పి. ఎదుగుతున్నప్పటికీ రాష్ట్రంలో మాత్రం కుల రాజకీయాలకు బలై, పార్టీలలో తెలుగుదేశ పార్టీ పంచన చేరి ఉనికినే ప్రశ్నార్థకం చేసుకుంది.

అలాగే తెలుగుదేశం ప్రారంభంతో రాష్ట్రంలో కుల రాజకీయాలు తెరమీదకొచ్చాయి. అనేక కులాలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంటే కొన్ని కులాలు అణగతొక్కబడ్డాయి.

నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో రాజకీయాలు క్రొత్తపుంతలు తొక్కి రాజకీయం వ్యాపారంగా మారి రాష్ట్రంలో ఎన్నికల ఖర్చులకు అంతులేకుండాపోయింది. రాజకీయం పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తల చేతుల్లోకి వెళ్ళిపోయింది. పత్రికలు, మీడియా రాజకీయాలను శాసించే ఒక కుల వర్గంగా తయారైంది.

రాష్ట్రంలో సిద్ధాంతం ఆధారంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలు కూడా సిద్ధాంతాలను గాలి కొదిలేసి పొత్తులకు పరిమితమయ్యాయి. దానితో కమ్యూనిస్టులు ఉనికినే కోల్పోయారు.

1995 లో అధికారం హస్తగతం చేసుకున్న దగ్గర నుండి చంద్రబాబు నాయుడు 2004 వరకు 9 సం.లు ముఖ్యమంత్రిగా కొనసాగి అత్యధిక కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ఆ కాలంలో చేసిన పనులతో ఒక విజన్ ఉన్న ముఖ్యమంత్రిగా గుర్తింపుపొందారు.

2004, 2009 సం.లలో తెలుగుదేశం పరాజయంపాలైంది. తిరిగి రాష్ట్రం విడిపోయిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణాలో నామమాత్రంగా మిగిలి ఆంధ్రప్రదేశ్‌లో డీఫా, జనసేనలతో పొత్తుకారణంగా అధికారంలోకి వచ్చింది.

2014లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజధానిలేని రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు వంటి అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి ఉంటే బాగుంటుందనే నమ్మకంతో అధికారాన్ని కట్టబెట్టారు. కానీ! ప్రజల ఆశలు ఏవీ నెరవేర్చకుండా వ్యక్తిగత ఆశలు, ఆలోచనలు అమలు చేయడానికే కాలాన్ని వృధా చేయడంతో 2019లో గద్దె దించారు.

పార్టీలో వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం, అంతర్గత ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం, పాలనలో పారదర్శకత లోపించడం, ప్రభుత్వం కార్పొరేట్‌లా వ్యవహరించడం, మిత్ర ధర్మానికి తిలోదకాలు ఇచ్చి, నాలుగు సంవత్సరాలు సంకీర్ణ ప్రభుత్వంలో వుండి, తెగతెంపులు చేసుకొని, బి.జె.పి.పై అడ్డగోలు విమర్శలకు దిగి, ధర్మ పోరాటం అని కేంద్రంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీని నానా దుర్భాషలు ఆడారు. కేంద్రంలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు చక్రం త్రిప్పడానికి ఏ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం ఆవిర్భవించిందో ఆ పార్టీతో చేతులు కలిపి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మరియు యు.పి.ఎ. పక్షాలతో కూటమిని ఏర్పాటు చేయడంతో తెలుగు జాతి ఆత్మగౌరవం, అహం ఒక్కసారి దెబ్బతిన్నాయి. దాని పర్యవసానమే తీవ్రవ్యతిరేకత. దీని కారణంగానే 2019 లో తెలుగుదేశం ఘోరపరాజయం పాలైంది.

పార్టీ వ్యవస్థాపకుడు ఎన్.టి.రామారావును ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించి, పార్టీ అధ్యక్ష పదవినుండి సాగనంపి వెన్నుపోటు పొడిచినప్పుడు కూడా ప్రజలలో ఇంత వ్యతిరేకత రాలేదు. కానీ! తెలుగు వారి ఆత్మగౌరవ నినాదానికి తిలోదకాలు ఇచ్చినప్పుడు మాత్రం పూర్తి స్థాయిలో వ్యతిరేకత వచ్చింది. మరి భవిష్యత్ ఎలా ఉండబోతోంద్ చేచి చూడాలి.

రాజకీయపార్టీలు పొత్తులు పెట్టుకుంటే ఏమవుతుంది..?

ఏ రాజకీయ పార్టీ కూడా విపక్షమైనా, మిత్రపక్షమైనా ఇంకో పార్టీ ఎదుగుదలను కోరుకోదు. ఎదుగుతుంటే చూస్తూ ఉరుకోదు. ఇంకా వీలైతే బలమైన పార్టీ బలహీనమైన పార్టీని తినేస్తుంది.

ఒక మహాసృష్టం నీడలో ఏ మొక్కా కూడా ఎదగదు. అలాగే ఏ రెండు పార్టీల పొత్తులో బలమైన పార్టీ చిన్న పార్టీని ఎదగనివ్వదు.

ఇది రాజనీతి. అన్నీ తెలిసినా కొందరు నాయకులు స్వార్థప్రయోజనాలకోసం, లోపాయికారి ఒప్పందాల కోసం, కులరాజకీయాలకోసం రాజకీయాలలో పొత్తులకు తెరతీస్తూనే ఉన్నారు.

ఏ రాజకీయపార్టీ అయినా బలమైన పార్టీతో ఎన్నికల పొత్తు పెట్టుకుంటే 10 సంవత్సరాలు వెనక్కి నెట్టివేయబడుతుంది. అది ఎలా అంటే పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీచేసిన 5 సం.లు ఆ తరువాత తిరిగి అదే స్థాయికి రావడానికి ఇంకో 5 సం.రాలు మొత్తం 10 సం..ల కాలం ఆ పార్టీకి వృధా అవుతుంది.

ఏదో పార్టీని బ్రతికించుకుందామనే భ్రమలో పొత్తుపెట్టుకుంటే పార్టీ ఎప్పటికీ ఎదగదు. అదే పొత్తులకు దిగకుండా గట్టిప్రయత్నం చేస్తే, పార్టీ నిలదొక్కుకుంటుంది.

(మిగతా రేపటి సంచికలో)

రుషికొండ బీచ్‌లో.. 'ప్రైవేటు పెత్తనం'

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రుషికొండను బోడిగుండుగా మార్చి పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన ప్రభుత్వం... సమీప బీచ్ నిర్వహణను ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించింది. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తవగా నవంబరు ఒకటి నుంచే 'ప్రైవేటు' సంస్థ రంగంలోకి దిగింది.

నిర్వహణ కార్యకలాపాల నుంచి ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) పూర్తిగా తప్పుకుంది. రెవెన్యూ వసూలు, బీచ్ శుభ్రత, ఇతరత్రా సౌకర్యాల కల్పన అంతా ఆ సంస్థే చూసుకోవాలి. రుషికొండ మీద నిర్మిస్తున్న భవనాలు సీఎం క్యాంప్ కార్యాలయం కోసమనే చర్చ సాగుతున్న నేపథ్యంలో... తాజాగా బీచ్‌ను ప్రైవేటు సంస్థ చేతుల్లో పెట్టడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆ ఒక్కటీ మినహా: రుషికొండ బీచ్‌ను ప్రైవేటుకు అప్పగించే ముందు సందర్శకుల నుంచి ప్రవేశ రుసుం వసూలు చేయాలని ఏపీటీడీసీ నిర్ణయించింది. ఉన్నతాధికారులు సైతం అనుమతించారు. బీచ్‌లోకి వచ్చే ఒక్కొక్కరి నుంచి రూ.పది చొప్పున వసూలు చేయాలనుకున్నారు. దీనిపై ప్రజల నుంచి తీవ్రంగా వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గినట్లే తగ్గి...మరో రూపంలో భారం మోపారు. పార్కింగు రుసుములు పెంచేశారు. గతంలో ద్విచక్ర వాహనానికి రూ.10గా ఉన్న రుసుం రూ. 20 చేశారు. కారు పార్కింగు రూ.30 నుంచి రూ.50కి చేరింది. బస్సు పార్కింగు రూ.50 నుంచి రూ.100 చేశేశారు. మూత్రశాలలకు కూడా ప్రత్యేకంగా వసూలు చేస్తున్నారు. ఒక్క ప్రవేశం రుసుం విషయంలో ఉపశమనం కలిగించినా...అవకాశం ఉన్న అన్ని చోట్ల అదనపు వసూళ్లు సాగుతున్నాయి.

అందుకోసమేనా: బీచ్‌లో ధరల పెంపు వల్ల ప్రైవేటు సంస్థకే మేలు జరగనుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్లూఫ్లాగ్ గుర్తింపు ఉన్న రుషికొండ బీచ్ నిర్వహణ ఏపీటీడీసీకి తలకుమించిన భారంగా మారింది. ప్రతి నెలా దాదాపు రూ.పది లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. బీచ్‌లో శుభ్రతతో పాటు గార్డులకు వసతులు కల్పించాలి. ఏపీటీడీసీ నిర్వహణ సమయంలో సందర్శకుల రాక అధారంగా రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు ఆదాయం వచ్చేది. ఏపీటీడీసీ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయకున్నా...ఉన్న నిధులతోనే నెట్టుకొచ్చేవారు. తరువాత నిర్వహణ నిమిత్తం ప్రైవేటు సంస్థలను ఆహ్వానించారు. ఆ క్రమంలో ప్రవేశ రుసుం అంశాన్ని తెరమీదికి తెచ్చారు. అది అమలుకు నోచుకోకపోవడంతో ఇతర ధరలను పెంచి ప్రైవేటు చేతికి అప్పగించారు. ప్రస్తుతం ప్రతి నెలా రూ.8 లక్షలు చెల్లించే బస్సందరంతో ఏజెన్సీకి నిర్వహణ అప్పగించారు. ఇదే బీచ్‌లో రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థకు చెందిన స్థలాన్ని ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించడంపైనా ఆరోపణలు వస్తున్నాయి.

ఉపమాక ఆలయానికి రానున్న శ్రీ వేంకటేశ్వర వైభవరథం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వ తంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయమునకు మంగళవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీ వేంకటేశ్వర వైభవ రథం వస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు.

సెప్టెంబరు 25వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం మరియు విజన్ ట్రస్టు హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభం అయిన ఈ రథయాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో గల సుమారు 250 వేంకటేశ్వర స్వామి వారి ఆలయాలను సందర్శిస్తూ యాత్ర

నిర్వహించి చివరిగా తిరుమల కొండపై చేరుకునే విధంగా ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

దీనిలో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటలకు ఉపమాక శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి స్వామివారి రథం రానున్నట్లు ఆయన చెప్పారు.దీనిలో భాగంగా రథంలో ఉన్న స్వామివారి మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ఎస్ రాయవరం, అనకాపల్లి గ్రామాలలో గల వెంకటేశ్వర స్వామి వారి ఆలయములకు స్వామివారి ప్రచార రథం వెళుతుందని చెప్పారు.ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా అయిన కోరారు.

83వ వార్డు లో భవిష్యత్తుకు గ్యారెంటీ చర్చా వేదిక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే పెంచిన కరెంట్ , గ్యాస్, పెట్రోల్ డీజల్ ధరలను తగ్గిస్తామని అనకాపల్లి నియోజకవర్గం రెంగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. జీవీఎంసీ 83వ వార్డు ఏఎంసీ కాలనీలో జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ చర్చ వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.టీడీపీ అధికారంలోకి రాగానే ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామనారు. అనకాపల్లి శాసనసభ్యుడు మంత్రి అమర్నాథ్ పేదల టిడ్కో గృహాలను అమ్ముకున్నారని, ఇసుక భూములు కుంభకోణానికి మంత్రి గ్యాంగ్ లీడర్ అని విమర్శించారు.భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు,మహిళలకు అందజేసి వివరించారు.జగన్ మోహన్ రెడ్డి రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే టీడీపీ, జనసేన లక్ష్యం,

చంద్రబాబు నాయుడు పాలన కోసం రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు టీడీపీ అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. వార్డ్ ఇంఛార్జి బొద్దపు ప్రసాద్ అధ్యక్షతన, ఏఎంసి కాలనీటీడీపి నాయకులు పిట్ట రాజు, ఎస్. భానుచందర్ (అభి), బొమ్మల దేవి ఆధ్వర్యంలో జరిగిన.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాష్ట్ర టీపీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, పోలారపు త్రినాథ్,అళ్ల రాంచంద్రా రావు , కాయల మురళి ,సబ్బవరపు గణేష్, దాడి జగన్, సూరి సతీష్ కుమార్,సైలా గోపీ, అండిపాయిన శేషు, అకుల నానాజీ,దండా నాగు, దొడ్డి రాము, తిప్పాన అప్పా రావు,కొణతాల వాసు, బోండా ప్రసాద్, రమేశ్, వెంకట్, దొడ్డి సంతోష్, సింగంపల్లి కృష్ణా, నూకరాజు, సాయి జగన్, షేక్ అంసర, ఏర్రంశెట్టి వెంకట లక్ష్మి, బండి శాంతి,83వ వార్డు టీడీపీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు , మహిళలు,బూత్ యూనిట్ , క్లస్టర్ ఇంఛార్జిలు పాల్గొన్నారు..

పండగ వేళ బాపట్ల, విశాఖలో అగ్ని ప్రమాదం

బాపట్ల: దీపావళి పండగ వేళ బాపట్లలో రెండు చోట్ల అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. టపాసుల నిప్పురవ్వలు పడి ఎస్.ఎస్.పి అగ్రహారం, గులాం హుస్సేన్ తోటలో రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఎస్.ఎస్.పీ అగ్రహారంలో ఎమ్మెల్యే ఫ్లెక్సీ అడ్డుగా ఉండటంతో ఫైర్ ఇంజన్ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అడ్డుగా ఉన్న ఫ్లెక్సీ తీసేందుకు అగ్నిమాపక సిబ్బంది యత్నించగా.. ఫ్లెక్సీకి కరెంటు షాక్ రావడంతో తొలగించడంలో ఆలస్యమైంది. ఫైర్ ఇంజన్ రాకపోవడంతో స్థానికులు నీళ్లు చల్లి మంటలార్పారు. కట్టుబట్టలతో మిగిలామని బాధితులు వాపోతున్నారు.

మరోవైపు, విశాఖ అక్కయ్యపాలెంలో అపార్టిమెంట్‌లోకి తారాజువ్వలు దూసుకెళ్లాయి. మంటల చెలరేగడంతో భయంతో స్థానికులు పరుగులు తీశారు. ఘటనాస్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు.

ఇంజనీరింగ్ ప్రత్యేక దశలో 1510 మందికి చోటు

అమరావతి, (విశాఖ సమాచారమ్): ఇంజనీరింగ్ ప్రత్యేక దశ అడ్మిషన్ల ప్రక్రియలో 1510 మందికి సీట్లు కేటాయించినట్లు ఏపీఈఎపిసెట్ కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యామండలి జారీ చేసిన జీవో నెం.179ను అనుసరించి ఏపీఈఈసెట్-2023 లో అర్హత సాధించిన అభ్యర్థుల కోసం ఈ ప్రత్యేక అడ్మిషన్ల ప్రక్రియను నిర్దేశించగా, 1735 మంది ఇచ్ఛికాలను నమోదు చేసుకున్నారన్నారు.

క్షతగాత్రులకు కౌన్సెలింగ్ చేయండి

కంటకాపల్లి సమీపంలో రైలు ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన వారికి, వారి బంధువులకు కౌన్సెలింగ్ అందించాలని దివిజనల్ రైల్వే మేనేజర్ సురభ్ ప్రసాద్ రైల్వే వైద్యులను కోరారు.

గాయపడిన రోగులకు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ ఆర్.కె మార్గదర్శకత్వంలో మానసిక ఒత్తిడి మరియు వేదనను అధిగమించడానికి పోస్ట్ ట్రామా స్ట్రెస్ డిజార్డర్ కౌన్సెలింగ్ ఇవ్వబడింది. తిరుఅలతోతి మరియు ఎస్ఎంఎస్ ఆర్.చారుమతి క్షతగాత్రులకు సహాయాన్ని కొనసాగిస్తూ, చికిత్స పొందుతున్న అణగారిన వ్యక్తులకు నైతిక మద్దతునిచ్చేలా పిటిఎస్‌డి కౌన్సెలింగ్‌కు శ్రీ సురభ్ ప్రసాద్ సలహా ఇచ్చారు.

కేర్ హాస్పిటల్స్‌కు చెందిన సైకియాట్రిస్ట్ ఎస్.శ్రీకృష్ణ క్షతగాత్రులకు కౌన్సెలింగ్ చేశారు. వైద్యులు వారి ఆందోళనలను విని, వారి బాధను తట్టుకోవడంలో వారికి మానసిక మద్దతును అందించారు. వారి కుటుంబ సభ్యులతోనూ సంభాషించారు.

డిఆర్ఎం మాట్లాడుతూ, ప్రమాదాల తర్వాత సాధ్యమయ్యే మానసిక మరియు మానసిక గాయాలను అధిగమించడానికి ప్రజలకు కౌన్సెలింగ్ అవసరమని అన్నారు. ఈ చికిత్స వ్యక్తులు ఈ సవాళ్లను అర్థం చేసుకోవడానికి మరియు సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కూడా సహాయపడుతుంది.

దీపావళి పర్వదినం సందర్భంగా నరకాసుర వధ కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానికగరపాలెం ప్రసిద్ధి చెందిన శ్రీ వినాయక గౌరీ సేవా సమితి శ్రీ పీలా వారి గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద దీపావళి పండగ సందర్భంగా నరకాసురుని వధకార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలయ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్ పాల్గొని అమ్మవారిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నరకాసుని బొమ్మకు నిప్పు పెట్టి నరకాసురు వద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గవరపాలెం పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ భీమర శెట్టివరహ నూకరాజు, అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధ బల్లమ్మ నాయుడు, కోశాధికారి బీమరశెట్టి లక్ష్మీనారాయణ, బుద్ధ శ్రీనివాసరావు, కొణతాల కృష్ణ, బుద్ధ శివ,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం ప్రజలకు ముఖ్య గమనిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కొద్దిరోజులుగా విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో రైలు ట్రాక్ లకు మరమ్మతులు చేస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని కొన్ని రైళ్లను రద్దుచేయడంతోపాటు మరికొన్ని రైళ్లను అధికారులు దారి మళ్లించి నడుపుతున్నారు.

వాస్తవానికి మరమ్మతు పనులు 13వ తేదీతో పూర్తికావాలి. అయితే పనులు ఇంకా కొనసాగుతుండటంతో రైళ్ల రద్దును 19వ తేదీ వరకు పొడిగించారు. వాటి వివరాలు

నెం. 17239 గుంటూరు నుంచి విశాఖపట్నం.. నెం. 17240 విశాఖపట్నం నుంచి గుంటూరు.. నెం. 22701 విశాఖపట్నం నుంచి బెజవాడ.. నెం. 22702 బెజవాడ నుంచి విశాఖపట్నం..

నెం. 07466 రాజమండ్రి నుంచి విశాఖపట్నం.. నెం. 07467 విశాఖపట్నం నుంచి రాజమండ్రి.. నెం. 17267 కాకినాడ నుంచి విశాఖపట్నం... నెం. 17628 విశాఖపట్నం నుంచి కాకినాడ...

నెం. 12717 విజయవాడ నుంచి విశాఖపట్నం.. నెం. 12718 విజయవాడ నుంచి విశాఖపట్నం.. నెం. 17219 విశాఖపట్నం నుంచి మచిలీపట్నం... నెం. 17220 మచిలీపట్నం నుంచి విశాఖపట్నం... నెం. 17243 గుంటూరు నుంచి రాయగడ వెళ్లే రైలు నెం. 17244 రాయగడ నుంచి గుంటూరు.

తాజాగా ఉన్నాయి కదా అని బంగాళదుంపలను కొంటున్నారా..?

మార్కెట్‌కు వెళ్లి ఫ్రెష్‌గా కనిపించే బంగాళదుంపులు కొని తెచ్చుకుందామని అనుకుంటున్నారా? అయితే, ఒక్క నిమిషం ఆగండి..! మార్కెట్లల్లో ప్రస్తుతం ఓ కొత్త తరహా మోసం మొదలైంది. డబ్బులకు కక్కుర్తికి పడే వ్యాపారులు తెరలేపిన ఈ నయా మాయాజాలం జనాల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తోంది.

బంగాళదుంపలను ఫ్రెష్‌గా కనిపించేలా చేసేందుకు వ్యాపారులు రసాయనాలను వినియోగిస్తున్నారు. ముందుగా వాటిని అమ్మోనియా, యాసిడ్‌తో కడిగి తాజాగా కనిపించేలా చేస్తున్నారట. తెరవెనుక ఏం జరుగుతోందో అర్థం కానీ జనాలు వీటిని కొనుగోలు చేస్తూ అనారోగ్యానికి గురవుతున్నారు. అధిక ధర చెల్లించి మరీ అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు.

అయితే, ఈ రసాయనాలతో కడిగిన బంగాళదుంపలతో ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, లివర్, కిడ్నీకి సంబంధించిన వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు.

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ల సమావేశం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజవర్గ కేంద్రమైన యలమంచిలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు రావి సత్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో గల నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఆ రాష్ట్రంలో ఉన్న తమ బంధుమిత్రులందరికి కాంగ్రెస్ పార్టీకి ఓటి వేసే విధంగా ప్రేరణ కల్పించాలన్నారు.అనంతరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన బొడ్డు శ్రీనివాసరావు,రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన మీసాల సుబ్బన్న, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రక్కల శ్రీరామ్ మూర్తి, జగతా శ్రీనివాసరావులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుందరపు ఈశ్వరరావు పాల్గొన్నారు.

డైట్ లో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ కళాశాల (అటానమస్) నందు డాక్టర్ మౌలానా అబుల్ కలం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భముగా ముందుగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మౌలానా అబుల్ కలం ఆజాద్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అజాజ్ భారత దేశనికి మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేశారని ఆయన జన్మదినం సందర్భంగా ఈ రోజుని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటామని తెలియజేశారు. ఆయన మంచి విద్యావేత్త అని ఆయన అడుగు జడలలో విద్యార్థులందరూ నడవాలని మరియు ఉన్నత విద్యని అభ్యసించాలని కోరారు . ఈ కార్యక్రమములో తదుపరి ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ ఆర్ వైకుంఠ రావు మాట్లాడుతూ విద్యార్థులు అంతా దేశం గర్వపడేలా ఉన్నత విద్యలను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.సుధీర్ కుమార్, వివిధ విభాగధిపతులు ,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు టీడీపీ-జనసేన ఉమ్మడి ఆత్మీయ సమావేశం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): అచ్యుతాపురం గ్రామంలో ఒక ప్రైవేటు కళ్యాణ మండపంలో నేడు తొలిసారిగా జరగనున్న నియోజకవర్గ టీడీపీ-జనసేన పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశంలో టీడీపీ నుంచి మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అలాగే జనసేన నుంచి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ పాల్గొనున్నందున టీడీపీ,జనసేన పార్టీల మండలాధ్యక్షులు,ఇతర నాయకులంతా హాజరవ్వాలని ఇరు పార్టీల ప్రతినిధులు సోమవారం నాడు ఒక ప్రకటనలో కోరారు.

జగన్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్సీ రఘురాజు తిరుమలకు పాదయాత్ర

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘనవిజయాన్ని సాధించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని వెంకటేశ్వర స్వామిని కోరుతూ విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తిరుమలకి పాదయాత్రగా బయలుదేరారు. ఎస్.కోట నుంచి బయలుదేరిన ఆయన 280 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుమలకు 43 రోజుల్లో చేరుకోవాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. రఘురాజు పాదయాత్రకు మార్గమధ్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతున్నారు. రఘురాజు పాదయాత్ర సోమవారం కసింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర పరిసర శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అక్కడికి చేరుకుని రఘురాజును అభినందించారు. ఆయన పాదయాత్ర సాగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ రావాలి.. మళ్ల కావాలి అని నినాదంతో రఘురాజు చేపట్టిన పాదయాత్రను అభినందించారు. రాష్ట్ర ప్రజలందరూ మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారని, ఆయన పరిపాలనా విధానం, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు కృతజ్ఞత భావంతో ఉన్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. తొలి విడత జరిగిన సాధికార యాత్రకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారని ఆయన అన్నారు. వీటితోపాటు జగన్మోహన్ రెడ్డికి దైవ బలం ఉందాలని ఆశిస్తూ రఘురాజు చేపట్టిన పాదయాత్ర కూడా విజయవంతం కావాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. మార్గమధ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా రఘురాజుకు సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, జడ్పిటిసి శ్రీధర్ రాజు, ఎంపీపీ గొర్ల సూరిబాబు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, సర్పంచులు గోపి, మాలినాయుడు, అప్పలస్వామి, రామ గణేష్, గండి దేవుళ్ళు, యు.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఇలా ఉండగా రవిరాజు పాదయాత్ర అదివారం అనకాపల్లికి చేరుకున్న వెంటనే ఆయనకు రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి మండలపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మండలపార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, రేబాక ఎంపీటీసీ మంత్రి సత్తిబాబు, బంటు ఏడుకొండలు, సిహెచ్ఎన్ అగ్రహారం సర్పంచ్ గోవింద్, కోడూరు సర్పంచ్ శ్రీను, ఎంపీటీసీ అర్జున్ రావు, గోలగాం సర్పంచ్ నర్సింగరావు, శంకరం సర్పంచ్ రామకృష్ణ , రేబాక సచివాలయం కన్వీనర్లు కోన కిషోర్, ఇంటి లక్ష్మణరావు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రేబాక వాలంటీర్లు స్వాగతం పలికారు. పార్టీ విజయానికి కృషి చేస్తున్న రఘురాజును వారు అభినందించి, ఘనంగా సత్కరించారు.

రైల్లోనుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): తుని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధి అయినటువంటి ఎలమంచిలి రైల్వే స్టేషన్ వెనుక రైల్వే యార్డులో ట్రాక్ పైన శవం ఉన్నట్లుగా ఎలమంచిలి రైల్వే స్టేషన్ మాస్టర్ ఇచ్చిన మెసేజ్ మేరకు తుని రైల్వే పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ మారూఫ్ వారి సిబ్బందితో సంఘటన స్థలానికి పరిశీలించగా యలమంచిలి రైల్వే స్టేషన్ వెనక ఉన్నటువంటి రైల్వే యార్డ్ ట్రాక్ యొక్క ప్లాట్‌ఫాం పక్కన ఒక పురుషుని యొక్క శవం ఉన్నట్లుగా అతని ఒంటిపైన ఉన్నటువంటి దుస్తులు చొక్కా తెలుపు రంగు నీలం రంగు చెక్ కలిగిన ఫుల్ హ్యాండ్ చొక్కా మరియు కిందన నీలం రంగు షార్ట్ దానిపైన బ్రౌన్ కలర్ లో ఉన్నటువంటి లుంగీ పంచ చేతిలో గోధుమ రంగులో ఉన్నటువంటి గుడ్డ బ్యాగు పుండి అతను జారీ ఫ్లాట్ ఫారం మీద నుండి పడిపోయినట్లుగా ఉండి తల వెనక రాయి తగిలిన గాయమై చనిపోయినట్లు గా అతని బ్యాగులో అతని గుర్తింపు కోసం చెక్ చేయగా ఆధార్ దొరికింది కార్డులో ఉన్నటువంటి పేరు ప్రకారం మజ్జి బాబూరావు వయస్సు 40 సంవత్సరాలు చింతలపాలెం విలేజ్, నర్సింగపల్లి కసింకోట మండలం విశాఖపట్నం గా గుర్తించడం అయింది వారు బంధువులకు వివరాలు తెలియజేయ డమైనది మరియు తదుపరి దర్యాప్తు కోసము సరియైన మరణ కారణం తెలుసుకోవటానికి శవపరీక్ష నిమిత్తము తుని గవర్నమెంట్ ఆసుపత్రిలో శవాన్ని మార్చురీ కి పంపించారు.

12వ వార్డు లో ఓటరు నమోదు కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న వెలగపూడి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియజకవర్గం ,12 వ వార్డు కార్యాలయం తోటగరువు వద్దవార్డు ఇంఛార్జి ఒమ్మి అప్పలరాజు గారి అధ్వర్యంలో జరిగిన ఓటర్ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు టిడిపి రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు,వార్డు అధ్యక్షుడు గాడీ సత్యం పార్లమెంట్ పార్టీ అర్గనైజింగ్ సెక్రటరీ ఒ మ్మి పాలారావు, పార్లమెంట్ పార్టీ సెక్రటరి ఎడువాక సన్యాసిరావు ,నాయకులు గణపతి,దువ్వి తాతారావు, కాయత గోవిందరావు,దనల ఈశ్వరరావు రామకృష్ణ, సి.హెచ్. లలిత,గొలుసు రమణ , ఇల్లా లక్ష్మి గుమ్మ విజయ , కృష్ణవేని సంజయ్ పాల్గొన్నారు.

అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పోర్ట్ ఆస్పత్రి సమీపంలో ఎరుమేలి అయ్యప్ప అన్నసమారాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములకు అన్నసమారాధన కార్యక్రమం గత కొంతకాలం గా నిర్వహిస్తున్నారు. ఈరోజు గౌరవ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ గారు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు వంశీ గారిని పూర్ణ కుంభం తో స్వాగతం పలికి, అయ్యప్ప స్వామి వారి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామిలకు కాసేపు వడ్డించారు.

కార్యక్రమంలో మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని, దీక్ష లో వున్న స్వాములకు సేవ చేయడం గొప్ప వరం గా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ఎరుమేలి ట్రస్ట్ సభ్యులు, నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

మొదటి ప్రధాని మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి (నవంబర్ 14)

స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ. కొత్తగా జన్మించిన శిశువులాంటి దేశానికి అభివృద్ధి దిశలో తొలి అడుగులు నేర్పే మహత్తర కార్యాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరి మన్ననలు అందుకున్న మహా దేశభక్తుడు, పండితుడు, రాజకీయ వేత్త, మహా మనిషి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ. దేశానికి అతి ఎక్కువకాలం 17 సంవత్సరాల అంటే 6,131 రోజులు(ఆగస్టు 15, 1947 నుండి మే 27, 1964 వరకూ) వరుసగా ప్రధానిగా ఉన్న ఘనత జవహర్ లాల్ నెహ్రూదే ! నవంబర్ 14, 1889న అలహాబాద్ లో జన్మించారు. తండ్రి మోతీలాల్ నెహ్రూ విశాల హృదయులు క్రియాశీల స్వభావం కలవారు. న్యాయ శాస్త్రంలో కులంకషంగా పరిజ్ఞానం కలవారు. తల్లి స్వరూప రాణి సున్నిత మనస్కులు. జవహర్ విద్యాభ్యాసం ఆరంభం ఇంట్లోనే జరిగింది. 15 ఏళ్ళ వయసులో పై చదువులకై ఇంగ్లాండ్ పయనమయ్యారు. జవహర్ తరువాత కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లో చదివారు. న్యాయశాస్త్రం లో పట్టభద్రుడై 1912లో భారతదేశానికి వచ్చిన నెహ్రూ తండ్రి అడుగుజాడలను అనుసరిస్తూ రాజకీయాల్లో ప్రవేశించారు. విద్యార్థి దశనుండే నెహ్రూ ప్రపంచ రాజకీయాలను ఆసక్తితో గమనిస్తుండేవారు. 1912లో కాంగ్రెస్ సభలకు డేలిగేట్ ల హోదరయి న నెహ్రూ, 1919లో హోమ్ రూల్ లీగ్ కార్యదర్శి అయ్యారు. 1916లో మొట్టమొదటి సారిగా గాంధీజీ ని కలిశారు. ఆనాటి నుండి వారిద్దరిమధ్య విడదీయరాని అనుబంధం ఏర్పడింది. 1920-22 ప్రాంతంలో సహాయ నిరాకరణో ద్యమం లో పాల్గొని జైలు పాలయ్యారు నెహ్రూ. 1923లో కాంగ్రెస్ జాతీయ కమిటీకి జనరల్ సెక్రటరీ భాధ్యత చేపట్టారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో లాఠీ దెబ్బలు తిన్నారు నెహ్రూ. 1929లో మహాత్మా గాంధీ సమర్థనతో నెహ్రూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. జవహర్ అధ్యక్షుడైతే కాంగ్రెస్ బలపడుతుందని, సమాజంలో ఇంతవరకూ తాను ఆకర్షించలేక పోతున్న విదేశీ వ్యామోహంలో ఉన్న యువతను సైతం నెహ్రూ ఆకర్షించగలదని గాంధీజీ విశ్వసించారు. ఆయన తనపై ఉంచిన విశ్వాసాన్ని నిరూపిస్తూ 1929లో యాభై ఆరు వేలు మాత్రమే ఉన్న కాంగ్రెస్ సభ్యత్వాన్ని నవంబర్ కల్లా పదు లక్షల వరకూ పెంచారు. నెహ్రూ అధ్యక్షుడిగా ఉన్న కాలంలోనే సంపూర్ణ స్వరాజ్యం తమ లక్ష్యమని ప్రకటించింది కాంగ్రెస్. 1930 నుండి 1935 వరకు ఉప్పు సత్యాగ్రహంతో సహా అనేక ఇతర ఉద్యమాల సందర్భంగా నెహ్రూ అరెస్ట్ అయ్యారు. జైల్లో ఉన్న సమయాన్ని నెహ్రూ సృజనాత్మకంగా ఉపయోగించారు. అల్మోరా జైల్లో ఉన్నప్పుడు ఆయన తన జీవిత చరిత్ర రచనను పూర్తిచేశారు. అంతకు ముందు ఇటలీ, స్విజిర్లాండ్, ఇంగ్లాండ్, బెల్జియం, జర్మనీ, రష్యాలను పర్యటించిన నెహ్రూ 1939లో స్పెయిన్ పర్యటించారు. రెండవ ప్రపంచ యుద్ధారంభ సమయంలో చైనా పర్యటించారు. భారతీయుల అనుమతి లేకుండా భారతదేశాన్ని రెండవ ప్రపంచ యుద్ధంలో భాగస్వామిగా చేయడాన్ని నిరసిస్తూ సత్యాగ్రహం చేసినందుకు గాను 1940 లో మళ్లీ జైలుకు వెళ్ళాల్సి వచ్చింది. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం గురించిన ప్రతిపాదనను కాంగ్రెస్ సమావేశాలలో ప్రవేశ పెట్టింది నెహ్రూ నే. దాంతో 1942, ఆగస్ట్ 5న మళ్లీ జైలు ముఖం చూడాల్సి వచ్చింది. ఈసారి జైల్లో ఆయన డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే గ్రంథాన్ని రచించారు. భారత దేశ వ్యక్తిత్వాన్ని లోతులకు వెళ్లి విశ్లేషించి ఈ పుస్తకం యువతకు భారతదేశ సాంస్కృతి సంప్రదాయాలు పరిచయం చేసి ఉత్తమ గ్రంథం. అలాగే నెహ్రూ తన కూతురు ఇందిరకు రాసిన ఉత్తరాల సంకలనం గిలింప్స్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ ప్రపంచ చరిత్రకు పరిచయం చేసే ప్రారంభం పుస్తకంలా ఉపయోగపడుతుంది. 1945లో జైల్ నుండి విడుదలైన నెహ్రూ, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా విప్లవం లేవదీసిన ఇండియన్ నేషనల్ ఆర్మీ సైనికులను సమర్థిస్తూ కోర్టులో వాదించి గెలిచారు. 1946లో నాలుగోసారి కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైనారు నెహ్రూ. ఇంకా మూడుమార్లు 1951 నుండి 1954 వరకూ ఈ భాధ్యతను ఆయన నిర్వహించారు. దేశభక్తుల త్యాగఫలంగా 1947, ఆగస్ట్ 15 అర్ధరాత్రి ప్రపంచం నిదురిస్తుండగా భారతదేశం స్వతంత్రం దిశగా జాగృతం అయ్యింది. ప్రపంచానికి శాంతి సందేశం అంది స్తూ, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా రక్తపాత రహిత విప్లవం సాగించి స్వాతంత్ర్యం సాధించింది భారతదేశం. స్వతంత్ర భారతదేశాన్ని ప్రగతిపథంలో నడిపించే సారథిగా, మార్గ దర్శకు డిగా నెహ్రూ అందరి ఆమోదంతో భాధ్యత స్వీకరించారు. ఆనాడు ఆయన ఉపన్యాసం ఈనాటికీ భారతీయుల మనస్సులో ప్రతిధ్వనిస్తుంది. ప్రపంచం నిదురిస్తున్నప్పుడు భారతదేశం ఒక నూతన వేకువ దిశగా జాగృత మౌతుందని, ఎన్నో ఏళ్ల క్రతం మనం ఏధితో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈనాడే స్వాతంత్ర్యం సాధించామని జాతికి అభివృద్ధి పథాన్ని నిర్దేశించారు భారత తొలి ప్రధాని నెహ్రూ. పంచవర్ష ప్రణాళికల ప్రకారం ఒక పథకం ప్రకారం ఒక ప్రణాళికలో ఏయే రంగంలో ఎంతెంత ప్రగతి సాధించాలో నిర్ణయించుకుని మరీ అభివృద్ధి వైపు అడుగిడటం నేర్పారు. భారీ పరిశ్రమలు, బహుళార్థ సాధక పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు. వ్యవసాయం విద్య, సాంకేతిక రంగాలలో భారతదేశం ఇతర ఏ దేశాలకు వెనుకబడి ఉండకుండా ప్రగతి సాధించేందుకు జవహర్ లాల్ నెహ్రూ తన పాలన కాలంలో విశేషంగా కృషిచేశారు. పాకిస్తాన్ తో పోరాటం, చైనాతో 1962లో యుద్ధం జరపాల్సి రావడంతో రక్షణ రంగంలో సైతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన సాధన వైపు దృష్టి కేంద్రీకరించారు నెహ్రూ. దేశంలో ప్రజల అభిమానాన్ని విశేషంగా సాధించడమే కాక విదేశాలలో సైతం విశేష గౌరవాన్ని పొందారు నెహ్రూ. ఆయన రూపొందించిన విదేశాంగ విధానం ఈనాటికీ మనం అనుసరిస్తున్నాం. ప్రపంచంలో ఏ అగ్ర రాజ్యానికి కొమ్ముకాయకుండా, నిజం వైపే మొగ్గే తటస్థ విధానాన్ని రూపొందించింది ఆయనే. ప్రపంచంలో శాంతి సాధన దిశలో ఆయన రూపొందించింది ఆయనే. ప్రపంచంలో శాంతి సాధన దిశలో ఆయన రూపొందించిన పంచశీల సిద్ధాంతం పలువురి ప్రసంశలు పొందింది. ప్రపంచం మొత్తం ఆయనను శాంతిదూత అని ముక్త కంఠంతో కొనియాడింది. ప్రపంచ శాంతికి, అభ్యున్నతికి తోడ్పడుతూ, ప్రపంచ రాజ్యాలలో సముచిత స్థానాన్ని పొందగల విధంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్వతంత్ర దినోత్సవం నాడు చేసిన వాగ్దానాన్ని చివరి క్షణం వరకూ నిజాయితీగా అమలు పరచిన దేశభక్తుడు పండిత నెహ్రూ. 1955లో భారత రత్న బిరుదుతో సత్కరించింది భారత ప్రభుత్వం. భారతదేశ సేవకు, భారత ప్రజల సేవకు, ప్రపంచ ప్రజల ఉన్నతాశయాలకు అంకితమౌ తానన్న వాగ్దానాన్ని అమలుపరచి నెహ్రూ మే 27, 1967న తుది శ్వాస విడిచారు. ఆయనకు పిల్లలంటే ఉన్న మక్కువను పురస్కరించుకుని ఆయన పుట్టిన రోజును దేశం బాలల దినోత్సవం గా ఎంచి నంబరాలు జరుపుకుంటుంది.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

ఉత్తరాంధ్రపై కపట ప్రేమ వైసీపీ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్రపై వైసీపీ ప్రభుత్వం నాటకాలాడుతోంది. నాలుగున్నరేళ్లుగా గుర్తుకురాని ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై తాజాగా ప్రేమ ఒలకబోస్తోంది. దీనిపై ఉత్తరాంధ్ర వాసులు ముక్కున వేలేసుకుంటున్నారు. మరోవైపు, ఈ ప్రాంతంలో గల విలువైన సహజ వనరులు దోచుకోవడానికే ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి పేరుతో రాజధాని నాటకం ఆడుతోందని మేధావులు అంటున్నారు. ఉత్తరాంధ్రపై వైసీపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మొదలుకొనిశ్శ%ంత్రులు, ప్రజాప్రతినిధులు వరకు ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి గురించి పదేపదే మాట్లాడుతున్నారు. ఈ ప్రేమ మాటలకే పరిమితమవుతోంది. ఆచరణలో మాత్రం అభివృద్ధి పేరుతో ఇళ్కడి భూములను ప్రభుత్వం పందేరం చేస్తోంది. రూ.2 వేల కోట్లు విలువచేసే 17 ఎకరాల భూమిని ఇనార్బిట్ మాల్ నిర్మాణం కోసం రోహిజా గ్రూపునకు కేవలం రూ.125 కోట్లకే 30 ఏళ్లకు జగన్ ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా దానికి శంకుస్థాపన చేశారు. ఇది పెద్దలకు ఉత్తరాంధ్ర ఆస్తులను దోచిపెట్టడమేనని ఈ ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. రాజధాని పేరిట విశాఖలో రూ.40 వేల కోట్ల విలువైన భూములను గడిచిన నాలుగేళ్లలో వైసీపీ పెద్దలు, జగన్ అనుచరగణం దోచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ విధానాలు, కబ్జాలను ప్రశ్నించడానికి ప్రతిపక్ష టీడీపీ సైతం వెనుకాడుతోంది. జనసేన విమర్శలకే పరిమితమైంది తప్ప క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమం నిర్మించలేకపోయింది. ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులు దశాబ్దాలుగా పూర్తికావడం లేదు. ప్రస్తుతం వర్షాభావంతో ఉత్తరాంధ్ర కరువుతో అల్లాడుతోంది. ఉన్న పరిశ్రమలు మూతపడి కొత్త పరిశ్రమలు రాక ఉత్తరాంధ్రవాసులు వలసబాట పట్టారు. కానీ వలస రాజకీయ నాయకులు మాత్రం విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్రపై పెత్తనం సాగిస్తున్నారు. తోటపల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నష్టపరిహారం, పునరావాసం దక్కలేదు. నిర్మాణం సైతం పూర్తికాలేదు. నాగవళి-వంశధార అనుసంధానం ప్రకటనలకే పరిమితమైంది. వంశధార నిర్వాసితుల సమస్య నేటికీ పరిష్కరించలేదు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో జూట్ మిల్లులు, సుగర్ ఫ్యాక్టరీలు, ఫెర్రో పరిశ్రమలతో పాటు అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. శ్రీకాకుళం జిల్లాలో ఉద్దాన ప్రజలు కిడ్నీ వ్యాధులతో అల్లాడుతున్నా పట్టించుకున్న నాథుడు కనిపించలేదు. విభజన చట్టాన్ని, హామీలను అమలు చేయకుండా ద్రోహం చేసిన మోదీకి సీఎం జగన్, జనసేన అధినేత పవన్ భజన చేయడం ఉత్తరాంధ్ర ప్రజలకు అన్యాయం చేయడమే. అన్యాయాన్ని ప్రశ్నించడమే తన లక్ష్యమని, వామపక్ష భావజాలం తన న్నెజమని చెప్పుకున్న పవన్ కల్యాణ్ మోదీ జపం చేస్తున్నారు. మోదీకి మిత్రుడిగా ఉన్న పవన్‌శ్శ%రాష్ట్ర సమస్యలను, ఉత్తరాంధ్ర సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ఎందుకు పరిష్కరించడం లేదో అర్థం కావడం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని ఎందుకు ఆపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టీడీపీ సైతం బీజేపీ, దాని అగ్రనాయకత్వాన్ని పల్లెత్తు మాట అనడం లేదు. పైగా బీజేపీతో పొత్తు కోసం ఆరాటపడుతోంది. రాష్ట్రంలో ఈ మూడు రాజకీయ పార్టీలు బీజేపీ దాలలోనే నడుస్తున్నాయి. వామపక్షాలు మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై అలుపెరగని పోరాటం సాగిస్తున్నాయి. మూతపడ్డ పరిశ్రమలు తెరిపించాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాలని అనునిత్యం ఉద్యోగ, కార్మిక వర్గాల్లో చైతన్యం కలిగిస్తున్నాయి.

విశాఖలో ఘనంగా ఛట్ ఉత్సవాలకు ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రధానంగా జరుపుకునే ఛట్ పూజ పండుగను విశాఖ రామకృష్ణ బీచ్ లో ఈ నెల 19 సాయంత్రం నాలుగు గంటల నుంచి నిర్వహించనున్నట్లు విశాఖ ఛట్ పూజ సమితి తెలిపింది.విశాఖ లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంస్థ ప్రతినిధులు సుభాష్ చంద్ర రాయ్,ప్రకాష్ భర్తియా,వికాస్ భర్తియా,ఆనంద్ పాఠక్ లు మాట్లాడుతూ ఉత్తరాది ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే అతి పెద్ద పండుగ ఛట్ పూజ అని తెలిపారు.సూర్యోదయ సూర్యునితో పాటు అస్తమించే సూర్యుడిని పూజించే సంప్రదాయం ఈ పండుగ విశిష్టత అని తెలిపారు.గత ఆరేళ్లుగా విశాఖలో వేడుకగా ఛట్ పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖ ఛట్ పూజ సమితి నిర్వహించే ఈ వేడుకలకు దాదాపు ఐదువేలమంది పైనే హాజరై అత్యంత భక్తి శ్రద్ధాలతో ఛట్ పూజ నిర్వహిస్తారని ,పలువురు ప్రముఖులు కూడా ఈ పూజలో పాల్గొంటారని తెలిపారు.ఉత్తరాది ప్రజలతో పాటు అన్ని రాష్ట్రాల ప్రజలు ముఖ్యంగా విశాఖ వాసులు చాట్ పూజ లో పాల్గొని సూర్యభగవానుడి ఆశీస్సులు పొందాలని సమితి సభ్యులు కోరారు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి గిరిజన స్వాభిమాన ఉత్సవాలు బీచ్ రోడ్ పాండురంగపురం లో జరిగే కార్యక్రమానికి మన తూర్పు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావుకి ఆహ్వానించారు.

రిషి సునాక్ కీలక నిర్ణయం

మంత్రివర్గం నుంచి సుయెల్లా బ్రేవర్మన్ తొలగింపు

లండన్: బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ .. ఆ దేశ ఇంటీరియర్ మినిస్టర్ సుయెల్లా బ్రేవర్మన్‌ను పదవి నుంచి తొలగించారు. కొద్ది రోజుల క్రితం లండన్‌లో పాలస్తీనా మద్దతుదారులు చేపట్టిన ర్యాలీని నియంత్రించడంలో పోలీసుల తీరును విమర్శిస్తూ సుయెల్లా బ్రేవర్మన్ ఒక కథనాన్ని ప్రచురించారు. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆమె ఇతరులను రెచ్చగొట్టే విధంగా కథనాన్ని ప్రచురించారని, దానివల్లే పాలస్తీనా మద్దతుదారులు పెద్ద ఎత్తున లండన్ వీధుల్లోకి వచ్చారని, ఆమెను పదవి నుంచి తొలగించాలని డిమాండ్‌లు పెరిగాయి. ఈ నేపథ్యంలో బ్రేవర్మన్‌ను మంత్రి పదవి నుంచి తొలగిస్తూ సోమవారం ప్రధాని సునాక్ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు బ్రిటన్ మాజీ ప్రధాని డేవిడ్ కామెరాన్ 10-డౌనింగ్ స్ట్రీట్‌కు రావడంతో.. ఆయనకు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి.

బ్రిటన్ కేబినెట్‌లో సుయెల్లా బ్రేవర్మన్ సీనియర్ మంత్రి. గతంలో మాజీ ప్రధాని లిజ్ ట్రస్ మంత్రివర్గంలో కూడా ఆమె పనిచేశారు. అప్పట్లో లిజ్ ట్రస్ ప్రభుత్వం గందరగోళ సమయాన్ని ఎదుర్కొంటోందని విమర్శలు చేశారు. అదే సమయంలో మైగ్రేషన్ అంశంపై అధికారిక పత్రాలకు సంబంధించి నిబంధనలను ఉల్లంఘించినందుకు బాధ్యత వహిస్తూ.. ఆమె తన పదవికి రాజీనామా చేశారు.

అనంతరం రిషి సునాక్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక.. ఆమెకు మద్దతుగా నిలిచి, ఇంటీరియర్ మినిస్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఆమె ప్రచురించిన కథనం వివాదాస్పదం కావడంతో మరోసారి పదవి కోల్పోయారు. గతంలో ఆమె వలసదారులపై చేసిన విమర్శలు తీవ్ర దుమారం రేపాయి.

తెలంగాణలో బీజేపీకి అధికారం అందిస్తే బీసీలకే ముఖ్యమంత్రి పదవి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలంగాణలో బీజేపీకి అధికారంలోకి వస్తే బీసీ లకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామని చేసిన ప్రకటన ఇతర పార్టీల్లో గుబులు రేపుతోందని ఆంధ్ర ప్రదేశ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర సంఘాల కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ పల్ల వెంకట రావు అన్నారు. ఆదివారం విశాఖలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రధాని మోదీ తెలంగాణాలో 92 బీసీ కులాలతో బీసీ ఆత్మగౌరవ సభ నిర్వహించి బీసీ ల్లో నమ్మకం కలిగించారన్నారు. తరతరా లుగా మోసపోతున్న బీసీలు విద్యకు, రబ్బు కు దూరమై ఆత్మ గౌరవంతో బ్రతకలేకపోతున్న బీసీ లకు రాజ్యాధి కారం కల్పించడానికి ముందు కు రావడం హర్షించ దగ్గ విషయమ న్నారు .ఎన్నికల్లో బీసీ లను కేవలం ఓటు బ్యాంకు గానే చూసే పార్టీలు ఇంకా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నా యని మండిపడ్డారు. ఎస్ఎంఎం ఈ పథకం ద్వారా స్వల్ప,దీర్ఘ కాల రుణాలు అతి సులభంగా మంజూరు చేసి సబ్సిడీలు కూడా అందించి బీసీ లను ఆదుకున్న ఘనత బీజేపీ ప్రభుత్వా నిదేనన్నారు .నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, విశ్వ కర్మ కౌసల్య యోజన తదితర పథకాలతో బీసీ ల జీవన ప్రమాణాన్ని పెంచిన మోదీ ని బీసీ లు గుండెల్లో పెట్టుకుని పూజిస్తున్నారన్నారు. ఓబీసీ లకు 27 శాతం రిజర్వేషన్ ఇస్తున్నారని,అవి ఏమూలకు సరిపోవటంలేదన్నారు.బీసీ లు దేశవ్యాప్తంగా 50 శాతం ఉన్నారని విద్య,ఉద్యోగాల్లో ఏభై శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రధాని మోదీని కోరతామన్నారు.బీసీలకు అన్నివి ధాలా అండగా నిలుస్తున్న బీజేపీ పార్టీకి మద్దతు ఇచ్చి మరోసారి ప్రధానిగా మోదీ ని గెలిపించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు పల్లి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుని సూచనల మేరకు పత్రికా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మీడియా సమావేశంలో కంటుభుక్త శ్రీనివాసరావు,యడ్ల రమణ రాజు,పాతిన పైడి రాజు,ఒమ్మి నారాయణ రావు,వల్లి రెడ్డి శ్రీనివాస రావు,కదిరి రాము,అప్పల చార్యులు, పల్లరెడ్డి శ్రీనివాసులు,ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి వీడ్కోలు.. అంత్యక్రియలు పూర్తి!

ప్రముఖ నటుడు చంద్రమోహన్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం అపోలో ఆస్పత్రిలో మరణించిన సంగతి తెలిసిందే! సోమవారం ఆయన అంత్యక్రియలు పంజాగుట్టలోని శ్మశాన వాటికలో జరిగాయి. చంద్రమోహన్ సోదరుడు మల్లంపల్లి దుర్గాప్రసాద్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. తొలుత ఫిల్మనగర్‌లోని ఆయన నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమైంది. కుటుంబ సభ్యులు పలువురు సినీ ప్రముఖులు చంద్రమోహన్‌కు కడసారి వీడ్కోలు పలికారు. అభిమాన నటుడి కడసారి చూపు కోసం అభిమానులు భారీగా తరలివచ్చారు. అంతిమయాత్రకు ముందు పలువురు సినీ ప్రముఖులు చంద్రమోహన్‌కు నివాళు లర్పించారు. వెంకటేశ్, రాజశేఖర్, జీవిత, నిర్మాత అదిశేషగిరిరావు, మాదాల రవి తదితరులు చంద్రమోహన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు.